




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 321 | మంగళవారం 09 జూన్ 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# అఖిలపక్షం ఏర్పాటు చేయండి

- ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, ధరల పెరుగుదలపై చర్చించాలి
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
- 'సర్'పై సీజేఐకి లేఖ రాయాలి :
- ఢిల్లీలో జరిగిన ఇండియా బ్లాక్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- ఆగస్టులో హైదరాబాద్‌లో తదుపరి సమావేశం

న్యూఢిల్లీ- సూర్య వాస్తవం

ఆర్థిక సంక్షోభం, నిరుద్యోగం, ధరల పెరుగుదలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేయాలని ప్రతిపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో ఇండియా బ్లాక్ సమావేశం జరిగింది. దీనికి 25 ప్రతిపక్ష పార్టీల నుండి 39 మంది నాయకులు హాజరయ్యారు. ఐదు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల

- మిగతా 2లో..






పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

## మోసపూరితమని చెప్పలేం

- పరస్పర అంగీకారంతోనే జరిగినట్లు గుర్తించాల్సిందే
- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

2



మహిళా సంఘాలకు

## 553 ఆర్టీసీ బస్సులు

- మహిళా సాధికారతలో మరో కీలక మలుపు
- సీఎం రేవంత్ సమక్షంలో నేడు అందచేత

హైదరాబాద్ - సూర్య వాస్తవం

మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు కేటాయించనుంది. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ బస్సులను మహిళా సంఘాలకు సీఎం రేవంత్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. అందుకు సంబంధించిన

- మిగతా 2లో..

# ముస్లింలే టార్గెట్

- వారిని 'ఇతరులు'గా చూపిస్తూ రాజకీయ లబ్ది
- మోడీ పన్నెండేండ్ల పాలనలో ఇదే తీరు
- మతమే ప్రధాన ఎజెండాగా పాలిటిక్స్
- మైనారిటీల ప్రాతినిధ్యాన్ని క్రమంగా అంచులకు నెట్టేస్తున్న బీజేపీ
- అంతర్జాతీయ మీడియా, మానవ హక్కుల సంస్థల నివేదికలతో సుస్పష్టం
- హెచ్చరిస్తున్న మేధావులు, పౌర సంఘాల నాయకులు



భారత రాజకీయాల్లో ముస్లింలను 'ఇతరులు'గా చూపిస్తూ మెజారిటీ ఓటర్లను తమవైపు తిప్పుకోవాలన్న 'విభజన వ్యూహం' గత పన్నెండేండ్ల బీజేపీ పాలనకు కేంద్ర బిందువుగా మారింది. ముఖ్యంగా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో మత విభజన కుయుక్తులను రాజకీయ లాభాల కోసం వ్యవస్థీకృతంగా ఉపయోగిస్తోందన్న ఆరోపణలను రాజకీయ విశ్లేషకులు, పౌరహక్కుల సంఘాలు ప్రస్తావిస్తున్నాయి. బీజేపీ పాలనలో అనుసరిస్తున్న ఈ విధానాలు దేశ ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి చాలా ప్రమాదకరమనీ, ఇవి దేశ భవిష్యత్తునే ముప్పులోకి నెట్టేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి.

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని పాలన ముస్లింలను టార్గెట్‌గా చేసుకుంటూ సాగుతున్నది. ముఖ్యంగా బీజేపీ అనుసరిస్తున్న విధానాలు ప్రమా దకరంగా మారుతున్నాయి. భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘించేలా బీజేపీ సర్కార్ల చర్యలు కనిపిస్తు న్నాయి. ముస్లింలను రాజకీయంగా, సామాజికంగా అంచులకు నెట్టే విధానాన్ని కాషాయపార్టీ అనుసరిస్తోందని

- మిగతా 2లో..




## నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రెసీ
- పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు

3

# ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

- భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీ
- క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ
- ట్యాంపర్ చేయకుండా పకడ్బందీగా భూ రికార్డులు
- గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారు
- గొడ్డలి పట్టే వారికి నాగలి పట్టే వారి బాధలు ఎలా తెలుస్తాయి
- ఆక్వా రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నాం
- సిద్ధాంతంలో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ
- సాగు,తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్న సీఎం






భీమవరం - సూర్య వాస్తవం

ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్‌చైన్ టెక్నాలజీని తీసుకొచ్చామని సీఎం తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో రాజముద్ర కలిగిన పాస్ పుస్తకాలు జారీ చేశామన్నారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని

- మిగతా 3లో..

## పరీక్షలంటేే తెలియని వారు విమర్శలా

- విద్యార్థులకు జగన్ క్షమాపణలు చెప్పాలి
- ఇక్కడ చాలదన్నట్లు తెలంగాణలోనూ భూ కబ్జాలు
- జగన్ తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు

2

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి



విశాఖ స్టీల్‌లో

## భారీ ప్రమాదం

- ద్రవరూప స్టీల్ లిక్విడ్ పడి మంటలు
- 9మంది కార్మికుల దుర్మరణం ఏడుగురికి తీవ్ర గాయాలు..
- ఆస్పత్రికి తరలింపు
- మంటలు చెలరేగడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ఘటన జరిగిన వెంటనే కార్మికులు, ఉద్యోగుల పరుగు
- ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..అధికారులతో ఆరా
- హుటాహుటిన విశాఖ బయల్దేరిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం- సూర్య వాస్తవం

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. సోమవారం స్టీల్‌ప్లాంట్‌లోని ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో స్టీల్ మెటల్ లిక్విడ్ లాడిల్ పేలడంతో ఉక్కుద్రవం లీకై మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది కార్మికులు

- మిగతా 2లో..

## పెళ్లికి ముందే శారీరక సంబంధాలు

# మోసపూరితమని చెప్పలేం

### - పరస్పర అంగీకారంతోనే జరిగినట్లు గుర్తించాల్సిందే

### - సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

పెళ్లికి ముందు శారీరక సంబంధాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పెళ్లికి ముందు పరస్పర అంగీకారంతో ఏర్పడిన శారీరక సంబంధాల ఆధారంగా ఒక వ్యక్తి వ్యక్తిత్వం లేదా నడవడికను ప్రశ్నించలేమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ప్రేమ సంబంధాలు అన్నీ వివాహానికి దారితీయవని తెలిపింది. ఇద్దరి మధ్య పరస్పర అంగీకారంతో ఏర్పడిన ప్రేమ బంధం తర్వాత వివాహంగా మారకపోయినా, దానిని మోసం లేదా నేరంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. అలాగే, ప్రేమలో ఉన్న సమయంలో వివాహం చేసుకుంటామని భావించి శారీరక సంబంధం ఏర్పడినప్పటికీ, తర్వాత వివిధ కారణాల వల్ల పెళ్లి జరగకపోతే ప్రతి సందర్భంలోనూ అది మోసం చేసినట్లుగా భావించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడిన సమయంలో వివాహం చేసుకునే నిజమైన ఉద్దేశం ఉందా?, లేదా? అనే అంశాన్ని ఆయా కేసుల వారీగా పరిశీలించాల్సి ఉంటుందని న్యాయస్థానం సూచించింది. ఇద్దరి పరస్పర సమ్మతితో ఏర్పడిన సంబంధాలు, మోసపూరితంగా వివాహ వాగ్దానం చేసి ఏర్పడిన సంబంధాల మధ్య స్పష్టమైన తేడాను గుర్తించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం తెలిపింది. కేవలం సంబంధం వివాహానికి దారితీయలేదనే కారణంతో ఒకరిపై మరొకరు మోసపూరిత ఆరోపణలు చేయడం సరైన విధానం కాదని కోర్టు అభిప్రాయపడింది. ఈ తీర్పు వ్యక్తిగత స్వేచ్ఛ, పరస్పర అంగీకారం, ఆధునిక సామాజిక సంబంధాలపై న్యాయవ్యవస్థ దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మహిళా సంఘాలకు

# 553 ఆర్టీసీ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌తోపాటు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సీఎస్ రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిట్టింగ్, తాగునీరు, మొబైల్ టాయిలెట్స్, భద్రత తదితర అంశాలపై ఉన్నతాధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలోనే మహిళా బస్సుల పథకం అతిపెద్ద స్థాయిలో అమలవుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాల్లో భాగంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. అందులో భాగంగా వడ్డీ లేని రుణాలు, స్త్రీ నిధి, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులతో మహిళలకు చేయూతను అందిస్తోంది. రాష్ట్ర మహిళా సాధికారత నమూనాను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు కూడా ఆసక్తిని కనబరుస్తున్నాయి. ఈ కార్యక్రమానికి వేలాదిగా మహిళలు హాజరు కానున్నారు. అందుకోసం ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ పథకాన్ని దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సిఎస్ పేర్కొన్నారు. మహిళల స్వావలంబన కోసం మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్త్రీనిధి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల తయారీ తదితర పథకాల ద్వారా మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేయూత నిస్తున్నదని అన్నారు. మహిళల కోసం తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న ఫథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు కోసం ఆయా రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వస్తున్నారని సిఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎం కార్యదర్శి మాణిక్ రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ లు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, రవాణా కమిషనర్ ఇలంబర్తి, సీఈఓ దివ్య, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి, అశోక్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అలా, ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# పరీక్షలంటేే తెలియని వారు విమర్శలా

### - విద్యార్థులకు జగన్ క్షమాపణలు చెప్పాలి

### - ఇక్కడ చాలదన్నట్లు తెలంగాణలోనూ భూ కబ్జాలు

### - జగన్ తీరుపై మండిపడ్డ సీఎం చంద్రబాబు

**భీమవరం - సూర్య వాస్తవం**



నా దగ్గర తోక జాడిస్తే చూస్తూ ఊరుకోను. నేను సీఎంగా ఉన్నంతవరకు ఎవరు తప్పు చేసినా వదిలిపెట్టనని సిఎం చంద్రబాబు హెచ్చరించారు. సిద్దాంతంలో పట్టాదారు పుస్తకాల జారీ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గొడ్డలి పార్టీవి అన్నీ తప్పుడు ప్రచారాలే. నిరుద్యోగులను మోసం చేసిన చరిత్ర వైసీపీది. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాకే జగన్ రాజకీయాలు చేసుకోవాలని హెచ్చరించారు. వివేకాను చంపి.. నా చేతిలో గొడ్డలి పెట్టారు. జగన్ వంటివారికి ఎప్పటికప్పుడు బుద్ధి చెప్పాలి. పరీక్షలు అంటే తెలియనివాళ్లు విమర్శలు చేస్తున్నారని అంటూ సీఎం దుయ్యబట్టారు. తెలంగాణలోనూ వైసీపీ నేతలు భూములను కాజేయాలని చూశారని సీఎం తెలిపారు. ఇక్కడ చాలదన్నట్లు.. తెలంగాణలోనూ కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. కోడికత్తి డ్రామాలు చేసేవారికి రైతుల బాధలు తెలియవన్నారు. తిరుమల దేవదేవుడి అంశంలోనూ ద్రోహం చేశారని మండిపడ్డారు. కలియగ దైవం వేంకటేశ్వర స్వామిని అపవిత్రం చేశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే దుర్మార్గులను దూరం పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఒక్క పరిశ్రమ రాలేదని.. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారు కావడం వల్ల అనేక వివాదాలు తలెత్తాయి. ఒకప్పుడు బ్రిటిష్ కాలం నుంచి కొనసాగిన పటిష్టమైన భూ రికార్డుల వ్యవస్థ కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెవెన్యూ సమస్యలు తక్కువగా ఉండేవి. కానీ గత పాలకుల నిర్వాకంతో భూ యాజమాన్య సమస్యలు పెరిగిపోయాయి. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరిట తీసుకొచ్చిన చట్టం రైతుల భూములపై అనిశ్చితి సృష్టించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతుల యాజమాన్య హక్కులను కాపాడామని వివరించారు.

# అఖిలపక్షం ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం జరిగిన కీలక సమావేశంలో "ఇండియా బ్లాక్" పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. నీట్, సీబీఎస్ఈ పరీక్షలకు హాజరైన లక్షలాది మంది యువతకు ద్రోహం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా కోరుతూ చేస్తున్న నిరసనలను మరింత ఉధృతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల్లో అవకతవకలు, ఓట్ల దోపిడి, పారదర్శకత లోపించాయని ఎత్తి చూపుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి ఎస్ఐఆర్‌పై లేఖ రాయాలని నిర్ణయించారు. ఆర్థిక సంక్షోభం, నిరుద్యో గం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, మహిళలు, అణగారిన వర్గాలపై జరుగు తున్న అఘాయిత్యాలు వంటి అంశాలపై చర్చించేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్ష పార్టీలు మరింత ఐక్యంగా కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను బహిర్గతం చేయాలని నిర్ణయం తీసుకు న్నారు. ఇండియా బ్లాక్ సమావేశం ఇక నుంచి రెండు నెలలకొకసారి జరపాలని, తదుపరి సమావేశం ఆగస్టులో హైదరా బాద్‌లో జరపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, తృణ మూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా, ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్, సీపీఎం రాజ్యసభ పక్ష నేత జాన్ బ్రిటాస్, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఐ ఎంఎల్ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ, శివసేన (ఠాక్రే) పక్షనేత సంజయ్ రావత్, ఎన్‌సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే, కేరళ కాంగ్రెస్ (ఎం) నేత జోస్ కె మణి, కేరళ కాంగ్రెస్ జోసెఫ్ ఫ్యాక్షన్ నాయకుడు ఫ్రాన్సిస్ జార్జ్, ముస్లిం లీగ్ నాయకులు సాదిక్ షిహాబ్ తంగల్, ఆర్ఎస్‌పీ నేత ఎన్‌కే ప్రేమ్ చంద్రన్, ఎంపీ కపిల్ సిబల్, వీసీకే నేత తిరుమావళవన్, ఎండీఎంకే నేత వైగో, ఫార్వర్డ్ బ్లాక్ ప్రధాన కార్యదర్శి జి. దేవరాజన్ తదితరులు పాల్గొన్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి, జెఎంఎం అధ్యక్షుడు హేమంత్ సోరెన్, శివసేన నేతలు ఉద్ధవ్ ఠాక్రేలు వర్చువల్‌గా పాల్గొన్నారు.

**సవాళ్లపై ప్రతిపక్షాల ఐక్యత**

సమావేశం అనంతరం మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ ఎస్ఐఆర్, ఓట్ చోరీపై సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి త్వరలోనే లేఖ అందజేస్తామన్నారు. మోడీ ప్రభుత్వం దుష్పరిపాలన కారణంగా దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రతిపక్ష నేతలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. లోక్‌సభలో ఎలాగైతే డీలిమిటేషన్ బిల్లును ఎదుర్కొన్నామో అదే స్ఫూర్తితో మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. రాజ్యాంగంపై దాడి కొనసాగుతోందని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి, భయపెట్టడానికి, బెదిరిం చడానికి దర్యాప్తు సంస్థలను నిరంతరం సాధనాలుగా వాడుకుంటున్నారని విమర్శిం చారు. దేశ ఆర్థిక పరిస్థితి అత్యంత ప్రతికూ లంగా ఉందని, కొత్త ఉద్యోగాలను సృష్టించ డానికి అవసరమైన వేగంతో కొత్త పెట్టుబడులు రావడం లేదన్నారు. దేశంలో పరీక్షా విధానంలో పూర్తిస్థాయి దుర్వినియోగం కారణంగా లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ పేరుతో లక్షలాది మంది ప్రజల ఓటు హక్కును హరిస్తున్నారని విమర్శించారు. బీజేపీయేతర ప్రభుత్వాలపై వివక్ష చూపుతున్నారని, అనేక రంగాల్లో ప్రయివేటు గుత్తాధిపత్యాలు పెరుగుతున్నాయనీ, ఎంఎస్ఎంఈల భవిష్యత్తు తీవ్ర సంక్షోభంలో ఉందని పేర్కొన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బలహీన వర్గాలపై అఘాయిత్యాలు నిర్విరా మంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మన విదేశాంగ విధానం పూర్తిగా దెబ్బతిందని, భారతదేశం ఎప్పటినుంచో దృఢంగా సమర్థి స్తున్న సాంప్రదాయ విలువలను మోడీ సర్కార్ నిలబెట్టలేకపోతున్నదని విమర్శించారు.

**కాంగ్రెస్ వైఖరిపై నిలదీత**

బీజేపీకి వ్యతిరేకంగా నిలబడిన ప్రతిపక్ష కూటమిని కాంగ్రెస్ బలహీనపరుస్తుందని పలు పార్టీలు విమర్శించాయి. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఇండియా బ్లాక్ సమావేశంలో తీవ్ర నిరసన వెల్లువెత్తింది. కాంగ్రెస్ సంకుచిత రాజకీయ ప్రయోజనాలపై వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ, ఆర్జేడీ వంటి పార్టీలు తీవ్రంగా విరుచుకుపడ్డాయి. ప్రతిపక్ష నాయకులకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం కేంద్ర సంస్థలను ఆయుధాలుగా ఉపయో గించినప్పుడు ఇండియా బ్లాక్ ఐక్యంగా నిలబడాలని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఈ సమస్యపై ఇండియా బ్లాక్ ఒకే వైఖరిని అవలంబించాలని ఆయా పార్టీల నేతలు డిమాండ్ చేశారు. కేరళ ఎన్నికల సమయంలో వామపక్షాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ జాతీయ నాయకులు చేసిన నిరాధార ప్రచారాన్ని సీపీఎం రాజ్యసభ నాయకుడు జాన్ బ్రిట్టాస్ ఎత్తి చూపారు. వామపక్షాలకు, బీజేపీకి మధ్య రహస్య అవగాహన ఉందని రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నాయకులు పచ్చి అబద్ధం ప్రచారం చేశారని ఆయన అన్నారు."బీజేపీని అధికారానికి దూరంగా ఉంచడానికి వామపక్షాలు కఠిన వైఖరి వల్లే మొదటి యుపీఏ ప్రభుత్వం ఏర్పడిందనీ, రాహుల్ గాంధీ ఆ చరిత్రను సౌకర్యవంతంగా కప్పిపుచ్చి, వామపక్షాలకు, బీజేపీకి మధ్య ఒక ఒప్పందం జరిగిందని ఆరోపణలు చేశారని చెప్పారు. బీజేపీ వ్యతిరేక వైఖరిపై వామపక్షాలకు కాంగ్రెస్ సర్టిఫికేట్ అవసరం లేదని జాన్ బ్రిట్టాస్ సమావేశంలో స్పష్టంగా చెప్పారు. సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా కూడా రాహుల్‌గాంధీ రాజకీయ అపరిపక్వతను ప్రశ్నించారు. దీనికి కలత చెందిన రాహుల్ గాంధీ, తాను ఆ వ్యాఖ్యల్ని వాస్తవాల ఆధారంగానే చేశానని బదులిచ్చారు.

మీ వద్ద ఉన్న వాస్తవాలు ఏమిటని వామపక్ష నాయకులు ప్రశ్నించారు. అదానీని కేరళకు తీసుకువచ్చింది ఎల్‌డీఎఫ్ అనీ, ఇది ఒప్పందంలో భాగమని రాహుల్ చెప్పారు. దీనికి వామపక్ష? నేతలు స్పందిస్తూ 'మీ అవగాహన తప్పు. అదానీని కేరళకు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే' అని గుర్తు చేశారు.

అనంతరం ఆర్జేడీ అధినేత అఖిలేష్ యాదవ్, తేజస్వి యాదవ్ కూడా కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రశ్నలు సంధించారు. బీజేపీ నుంచి డీఎంకే, ఆప్ దూరంగా ఉండటం పెద్ద ఎదురుదెబ్బ అని అఖిలేష్ యాదవ్ అన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఇదే పద్ధతిలో కొనసాగాలా వద్దా అనే దానిపై తీవ్రంగా పరిశీలించాలని అఖిలేశ్ యాదవ్ డిమాండ్ చేశారు. బీహార్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల మధ్య అనేక విషయాలపై రహస్య అవగాహనలు ఉన్నాయని తేజస్వి యాదవ్ ఆరోపించారు. ఈ విషయాన్ని తాను కాంగ్రెస్ జాతీయ నాయకత్వంతో చాలాసార్లు ప్రస్తావించాననీ, అయినా దాన్ని సరిదిద్దడానికి వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

# ముస్లింలే టార్గెట్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మత విభజన, చరిత్ర గురించి పదే పదే ప్రస్తావన, రాజకీయ ప్రాతినిధ్య క్ష?ఐత వంటి అంశాలు ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయని చెప్తున్నారు.

కేరళ సామాజిక చరిత్రను కొందరు విశ్లేషకులు ఉదహరిస్తున్నారు. ఒకప్పుడు ఇక్కడ కుల వివక్ష? తీవ్రంగా ఉన్నప్పటికీ.. హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల మధ్య ఒక మంచి వాతావరణం ఉండేదని గుర్తు చేస్తున్నారు. శబరిమల అయ్యప్ప స్వామితో ముడిపడిన వావర్ సంప్రదాయం, చర్చిల నిర్మాణంలో హిందూ సాంస్కృతిక ముద్రలు వంటి ఉదాహరణలు ఆ సామాజిక సమన్వయానికి నిదర్శనాలని వారు అంటున్నారు. అయితే ప్రస్తుతం దేశ రాజకీయాల్లో ముస్లింలపై అనుమానం, అపనమ్మకం పెంచే ప్రయత్నాలు బీజేపీ పాలనలో జరుగుతున్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠ్యపుస్తకాల మార్పులు, అధికార కేంద్రీకరణ, భాషా విధానాలు, ఎన్నికల ప్రక్రియలపై వివాదాలు వంటి అంశాలను ఇందుకు ఉదాహరణలుగా చూపిస్తున్నారు.

**రాజకీయ ప్రాతినిధ్యం తగ్గుదల**

ముస్లింలు గణనీయ సంఖ్యలో జనాభా కలిగిన రాష్ట్రాల్లో కూడా బీజేపీ తరఫున ముస్లిం ప్రజాప్రతినిధులు లేరనీ, ఇది ఒక ఆందోళనకరమైన విషయమని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ఈశాన్య రాష్ట్రం అసోంలో బీజేపీ మూడోసారి విజయం సాధించింది. ఇక్కడ ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ... ప్రభుత్వంలో వారి ప్రాతినిధ్యం దాదాపుగా లేకపోవడం దీనికి ఉదాహరణగా విశ్లేషకులు వివరిస్తున్నారు. కేంద్ర మంత్రి వర్గంలోనూ ముస్లింలకు ప్రాధాన్యం తగ్గిందని కూడా వారు అంటున్నారు.

**పండుగల చుట్టూ ఉద్రిక్తతలు**

కేంద్రంలో మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మత రాజకీయాలు తీవ్రమయ్యాయి. ముస్లింలను టార్గెట్‌గా చేసుకుంటూ హిందూత్వ శక్తులు రెచ్చిపోతున్నాయి. మోడీ పాలనలో మతపరమైన ఊరేగింపులు, పండుగలు, ప్రార్థనల సందర్భంగా ఘర్షణలు చోటు చేసుకోవడం నిత్యకృత్యమయ్యాయి. మైనారిటీ మతస్తులకు చెందిన పండుగల సందర్భంగా హిందూత్వ శక్తులు జరిపే దాడులు, ద్వేషపూరిత చర్యలు దేశంలో లౌకికవాదానికి మచ్చ తెస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముస్లిం వ్యాపారులపై ఆంక్ష?లు, వారి ప్రార్థనా స్థలాలపై పరిమితులు, గోరక్ష?ణ పేరుతో ముస్లింలను విలన్లుగా చిత్రీకరించే ఘటనలు మోడీ పాలనలో తరచూ రాజకీయ చర్చకు దారి తీస్తున్నాయని వారు అంటున్నారు.

**ప్రజాస్వామ్యానికి సవాల్**

భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కలిగి ఉన్నటువంటి భారత్ వంటి దేశంలో రాజకీయ లాభాల కోసం మత విభజనను ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికి దీర్ఘకాలిక ప్రమాదమని మేధావులు, పౌర హక్కుల నాయకులు హెచ్చరిస్తున్నారు.

ఎన్నికల్లో విజయం సాధించాలనే తాత్కాలిక ప్రయోజనాల కోసం సామాజిక సామరస్యాన్ని పణంగా పెడితే దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని అంటున్నారు. మత వైవిధ్యాన్ని బలంగా భావించిన భారత రాజ్యాంగానికి అనుగుణంగా అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు, సమాన గౌరవం లభించేలా పాలన సాగాల్సిన అవసరం ఉందని మేధావులు సూచిస్తున్నారు.

**అంతర్జాతీయ వేదికలపై విమర్శలు**

కేంద్రంలోని మోడీ పాలనలో భారత్‌లో చోటు చేసుకుంటున్న ఇలాంటి మత రాజకీయాలపై అంతర్జాతీయ మీడియా, మానవ హక్కుల సంస్థలు కూడా పలు నివేదికలు విడుదల చేశాయి. మైనారిటీల భద్రత, మీడియా స్వేచ్ఛ, చారిత్రక కథనాలను రాజకీయం చేయడం వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశాయి. కొన్ని నివేదికలు హిందూత్వ రాజకీయాల ప్రభావం దేశ సామాజిక ఐక్యతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని సదరు నివేదికలు పేర్కొన్నాయి.

# విశాఖ స్టీల్‌లో భారీ ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందగా.. పలువురు గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. 1,500 డిగ్రీల వేడితో స్టీల్ మెటల్ లిక్విడ్ ల్యాడిల్ ద్వారా ఉక్కుద్రవాన్ని లిఫ్ట్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదం సంభవించడంతో భయాందోళనకు గురైన కార్మికులు, ఉద్యోగులు బయటకు పరుగులు తీశారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. మెటల్ ల్యాడల్ నుంచి బకెట్లు కుప్పకూలాయి. ల్యాడల్‌లో ఉన్న ద్రవ లోహం అకస్మాత్తుగా కిందపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ప్రమాదస్థలిలో 9 మంది కార్మికులు మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే ప్లాంట్ యాజమాన్యం అత్యవసర భద్రతా చర్యలు చేపట్టింది. గాయపడిన కార్మికులను వెంటనే సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో ప్లాంట్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ ప్రారంభించారు. ల్యాడల్‌లోని ద్రవ లోహం ఎందుకు కింద పడింది?, సాంకేతిక లోపమా? లేక భద్రతా ప్రమాణాల్లో ఏవైనా నిర్లక్ష్యం జరిగిందా? అనే కోణాల్లో అధికారులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అధికారిక నివేదిక వచ్చిన తర్వాతే గాయపడిన వారి సంఖ్య, మరణాల వివరాలు, ప్రమాదానికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలపై అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. కార్మికుల మృతిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలను సమగ్రంగా విచారించాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ఈ ప్రమాదంపై వెంటనే స్పందించారు. విశాఖ జిల్లా కలెక్టర్, నగర పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ప్రమాద స్థలంలో సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం పర్యటనలో ఉన్నప్పటికీ, ప్రమాద సమాచారం అందిన వెంటనే హుటాహుటిన ఘటనా స్థలానికి హోంమంత్రి బయలుదేరారు.

# నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు సీక్రసీ**

**- పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం :** మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించబోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు.

గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీకేజీ ముఠాలు చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యలు చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తులు క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశం కూడా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణులు, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకూ ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు. క్వశ్చన్ పేపర్ల బాక్సులకు హైటెక్ జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల బయోమెట్రిక్ గుర్తింపును పకడ్బందీగా పరిశీలిస్తారు. రీ-ఎగ్జామ్‌కు ముందు సోషల్ మీడియాలో నకిలీ పేపర్లు అమ్ముతూ విద్యార్థులను మోసం చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు.. మరోవైపు సైబర్ విభాగాన్ని రంగంలోకి దించారు. గతంలో జరిగిన తప్పుల కారణంగా పరీక్ష రద్దయినందున, ఈ రీ-టెస్ట్ కోసం హాజరయ్యే విద్యార్థుల నుంచి ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయడం లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దీనికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా పరీక్షకు సిద్ధం కావాలని ఎన్టీఏ కోరింది. మరో రెండు వారాల్లో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జరగనుంది. పేపర్ లీక్ ఆరోపణలతో ఇప్పటికే ఓసారి పరీక్షను రద్దు చేయడంతో రీ-టెస్ట్ నిర్వహణ విషయంలో ఎన్టీఏ అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. పేపర్ తయారీ దశ నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ యూజీ పేపర్ తయారుచేసిన నిపుణులు, పర్యవేక్షకులు, ట్రాన్స్‌లేటర్లు సహా ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతిఒక్కరినీ ప్రస్తుతం అత్యంత భద్రత కలిగిన రహస్య ప్రాంతంలో ఉంచినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీరిపై భద్రతా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంచారని తెలిపాయి. మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచీలు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలేవీ వీరికి అందుబాటులో ఉంచలేదట. కేవలం అనుమతి పొందిన సిబ్బందికి మాత్రమే ఈ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయ్యేంతవరకు వీరు ఈ లాక్‌డౌన్‌లోనే ఉండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. పేపర్ తయారీ నుంచి ప్రింటింగ్, ప్యాకేజింగ్, స్టోరేజీ, రవాణా, పంపిణీ వరకు అన్ని దశల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేస్తున్నారు.

పేపర్ రవాణా కోసం వాయుసేన విమానాలను వినియోగించనున్నారు. ఇదిలాఉండగా.. రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. దీన్ని ఎన్టీఏ తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగు తున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. జూన్ 21న దేశవ్యాప్తంగా 551 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 వరకు నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ జరగనుంది.

# ప్రజల భవిష్యత్ బాగు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. సోమవారం సిద్ధాంతంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను సీఎం పంపిణీ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. భవిష్యత్తులో తాగు నీరు, సాగునీరుకి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకునే బాధ్యతను మంత్రి రామానాయుడికి అప్పగించామన్నారు. ఎప్పుడు చూసినా గోదావరి జిల్లా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. పంటలు పండించడంలో జిల్లాలో రైతులకు మించిన వారు లేరని కొనియాడారు. రాయలసీమ, విశాఖ జిల్లాల్లో పరిశ్రమల కోసం భూములు కావాలంటే ఇస్తారని.. ఇక్కడ మాత్రం సెంటు భూమి కూడా ఇవ్వరని అన్నారు. అక్వా రైతుల సంక్షేమం కోసం ఓ ప్రణాళిక రూపొందించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రశాంతంగా ఉండే ఈ జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టారని.. గొడవలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రజల భూములను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టిందని మండిపడ్డారు. గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టుకున్న రైతు గుర్తుకు రాలేదని వ్యాఖ్యానించారు. 'మీ భూమి మీద సైకో ఫొటో వేశారు. భూమి మీది.. ఫొటో సైకోది.. నిద్ర లేస్తూనే ఆయన మొహం చూడాల్సి వచ్చేది. జగన్ పిచ్చితనానికి ట్రీట్‌మెంట్ ఎక్కడ ఉందో తెలీదు. మీకేమైనా తెలిస్తే, ఆ అడ్రస్ ఆయనకు పంపుతాను' అంటూ సీఎం చంద్రబాబు సెటైరికల్ కామెంట్స్ చేశారు. రీసర్వేలో రైతులను భాగస్వాములను చేశామని చెప్పారు. 6,688 గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూ రికార్డులు అప్‌డేట్ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు 26 లక్షల పాస్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. నిషేధిత జాబితా 22ఎలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. రైతుల ఖాతాల్లో రూ.8వేల కోట్ల అన్నదాత సుఖీభవ నిధులు జమ చేశామని చంద్రబాబు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు. త్వరలో ఆక్వా రైతుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రంలో భూ రికార్డుల సంస్కరణలు, రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గోదావరి జిల్లాలు దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా నిలిచాయని కొనియాడిన సీఎం.. ఈ ప్రాంత రైతులు భూమిని సమర్థంగా వినియోగించుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రశంసించారు. ఇప్పుడు రైతుల భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయలేరని, భూ సమస్యల పరిష్కారం కోసం బ్లాక్ చైన్ టెక్నాలజీ తీసుకొచ్చాం సీఎం చెప్పుకొచ్చారు. భూమి రికార్డులను మరింత భద్రంగా ఉంచేందుకు ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్‌లు, అధునాతన భద్రతా ఫీచర్లతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నాము. కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ప్రమాణాల తరహాలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు రైతులకు అందిస్తున్నాము. రీ-సర్వే, ఈ-కేవైసీ ప్రక్రియల అనంతరం మాత్రమే పాస్ పుస్తకాలు ముద్రిస్తున్నామని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 6,688 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి 26.46 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేసాము. ఇంకా 62.32 లక్షల పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉంది, నిర్ణీత గడువులోగా 90 లక్షల మంది భూ యజమానులకు పాస్ పుస్తకాలు అందజేయడమే లక్ష్యం. గత పాలనలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు మూడు సంవత్సరాల పాటు కృషి చేయాల్సి వచ్చింది. రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తీసుకొస్తున్నాము. రీ-సర్వే 2.0 కింద ఇప్పటికే 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేసాం. అమ్మకం, బహుమతి, విభజన వంటి 9 లక్షల భూ లావాదేవీలకు 100 శాతం ఆటో మ్యుటేషన్ వ్యవస్థను అమలు చేస్తున్నాము. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేస్తూ రూ.10 లక్షల లోపు ఆస్తులకు కేవలం రూ.100తో బదిలీ సౌకర్యం కల్పించాము. అంతకంటే ఎక్కువ విలువ గల ఆస్తులకు రూ.1,000 స్టాంప్ డ్యూటీ చెల్లిస్తే సరిపోతుంది' అని సీఎం చెప్పారు. అలాగే పాత భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా కొనసాగుతోందని.. 1బీ, అడంగల్, డీకేటీ, ఇనాం, సీలింగ్ రికార్డులను డిజిటల్ రూపంలోకి తీసుకువస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు, ట్రాకింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని, 15 జిల్లాల్లోని 33,012 ఎకరాల షరతు గల పట్టా భూములపై ఆంక్షలను కూడా ఎత్తివేసినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తోందని సీఎం స్పష్టం చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల్లో 46 లక్షల మంది రైతులకు రూ.8,985 కోట్లు జమ చేశామని, కేంద్ర ప్రభుత్వ సహాయంతో కలిపి ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేల వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ధాన్యం అమ్మిన రైతులకు డబ్బులు రావడానికి నెలల తరబడి పట్టేదని, ప్రస్తుతం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. గోదావరి డెల్టా ప్రాంతంలో కాలువలు, చెరువుల మరమ్మతులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, ఆక్వా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఆక్వా చెరువులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, దాణా ధరలు పెరగడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు. ఆక్వా రంగం రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థలకు కీలకమని పేర్కొన్న సీఎం, ఆ రంగానికి అన్ని విధాలా మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఆక్వా పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను వినియోగించి న్యూట్రాస్యూటికల్ ఔషధాల తయారీకి అవకాశాలు ఉన్నాయని కూడా సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యాలతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## హామీల ప్రభుత్వం కాదు

# మోసాల ప్రభుత్వం

**- రెండు సంవత్సరాల చంద్రబాబు పాలనపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్**




**గార్లదిన్నె- సూర్య వాస్తవం :** రెండు సంవత్సరాల కూటమి పాలన వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గురించి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గార్లదిన్నె మండలం లో కల్లూరు గ్రామం బైపాస్ రోడ్డు వద్ద ఉన్న స్టార్ ఫంక్షన్ హాల్ నందు "చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి టౌన్ హాల్ మీటింగ్ ను నిర్వహించారు. జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కూటమి రెండు సంవత్సరాల వెన్నుపోటు పాలనలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను నాయకులు ఈ కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ సమావేశంలో డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, రెండు సంవత్సరాల కాలంలో ప్రజల నమ్మకాన్ని, వారు పెట్టుకున్న ఆశలను పూర్తిగా వమ్ము చేసింది. ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట చెప్పడం ఈ ప్రభుత్వంలో నాయకులకు సరిపాటి ఎవ్వరూ లేరు. ప్రజలు ఆశించిన పాలన కాకుండా, ప్రచారాలు, ఆర్భాటాలు పాలనను అందిస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. రైతులకు అండగా ఉంటామని చెప్పి అన్నదాత ఆక్రందనలు తిలకించే నాధుడే లేడు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను రోడ్డుకు లాగేశారు. ఇచ్చినా ఒక్క డీఎస్సీలో కూడా అక్రమాలే మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పి హామీలను గాలికొదిలేసింది. పేదలకు సంక్షేమం అందిస్తామని చెప్పి సంక్షేమ పథకాలకు కోతలు విధించింది. కొంతమంది నాయకులు మాట్లాడుతూ శైలజనాథ్ ఏమి అభివృద్ధి చేశాడు అని వాపోతున్నారు వారందరికీ ఒకటే సమాధానం, శైలజనాథ్ మంత్రిగా ఉన్నప్పుడే ఈ నియోజకవర్గ అభివృద్ధి చెందింది. ఇప్పుడు మీరు రెండు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధికి ఏమిటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాలువల్లో నీళ్లు లేవు చెట్లు ఎండిపోతున్నాయి రైతులను ఆదుకోమని అడిగితే రాజకీయం చేస్తామంటారా, రైతుల పక్షాన మాట్లాడే మేము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాం అని అన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, పేదల గొంతుకగా పోరాడతాం. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడతాం అని నిప్పులు చెరిగారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ఈ రెండు సంవత్సరాల్లో రాష్ట్రంలో అభివృద్ధి కంటే అరాచకాలు పెరిగాయి. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్షసాధింపు రాజకీయాలకు దిగుతోంది. ప్రజలు తాగునీరు, సాగునీరు, ఉపాధి, విద్య, వైద్యం కోసం ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం ప్రచారాలు, ఆర్భాటాలతో ప్రజలకు అన్నీ చేసేశామనే భ్రమను కల్పిస్తున్నారు. ఇది ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కాదు; ప్రచారం కోసం పనిచేసే ప్రభుత్వం. ఇది హామీల ప్రభుత్వం కాదు; మోసాల ప్రభుత్వం. ప్రజల విశ్వాసానికి వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం అని ప్రజల సమస్యలను పరిష్కరించలేని ఈ ప్రభుత్వం, తన వైఫల్యాలను దాచుకోవడానికి ప్రతిపక్షాలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోంది కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారు అబద్ధాల ప్రచారంతో ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేరు అని అన్నారు. నియోజకవర్గ అబ్జర్వర్ ఎల్ ఎం మోహన్ రెడ్డి మాట్లాడుతూ" చంద్రబాబు పాలన అంటే అభివృద్ధి పేరుతో ప్రచారం, హామీల పేరుతో మోసం, ప్రజల నమ్మకానికి వెన్నుపోటు పొడిచే పరిపాలనకు నిదర్శనం. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికొది లేయడం చంద్రబాబు అలవాటుగా మారింది ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు ఎన్నికల ముందు చెప్పిన మాటలకు, అధికారంలో చేసిన పనులకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన ప్రతి ప్రభుత్వానికి ప్రజలే తగిన సమయంలో తీర్పు చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, బొమ్మన శ్రీరాంరెడ్డి, వంశీ గోకుల రెడ్డి, కల్లూరు సూర్యనారాయణ, చామలూరు రాజ గోపాల్, పార్టీ మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పరంధామ రెడ్డి, నాగే శ్వర్ రెడ్డి, కల్లూరు ప్రసాద్, జేసీ నారయణ, జమాల్ వలి, సుధాకర్ రెడ్డి, బోనాల హరికృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, బచ్చలన్న, మంజునాథ్, శ్రీనివాసరెడ్డి, భయ పరెడ్డి, పట్నం పనింద్ర, భాస్కర్ రెడ్డి, మంత్రి ఆంజనేయులు, కుట్టి కాటమయ్య, సురేష్ కుమార్, గంగాధర, శివానందరెడ్డి, జయరామిరెడ్డి, శివ శంకర్ రెడ్డి, లక్ష్మీ దేవ మ్మ, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వివాహ రిసెప్షన్ వేడుకల్లో వైసీపీ నాయకులు

**పులివెందుల - సూర్య వాస్తవం**



పులివెందుల పట్టణ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్నశిల్పారామంలో మున్సిపాలిటీ పరిధిలోని జండమాను వీధి వైసిపి నాయకులు షబ్బీర్ కుమారుడు అహమద్ వివాహ రిసెప్షన్ వేడుకల్లో ఘనంగా జరిగాయి ఈ వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్ణపల్లి కిషోర్,సుధా మైనారిటీ నాయకులు నూరుల్లా,ఓ రసూల్, వైసిపి నాయకులు పార్ణపల్లి కిరణ్,లు రిసెప్షన్ వేడుకల లో పాల్గొన్నారు. అనంతరం పలువురు రిసెప్షన్ వేడుకల లో వై సి పి నాయకులను పలకరించగా వారితో వైయస్ మనోహర్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడుతూ కొద్దిసేపు రిసెప్షన్ వేడుకల్లో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో కూటమి ప్రభుత్వం నయవంచన

**- ప్రచార ఆర్భాటాలు తప్ప ప్రజలకు బాబు చేసింది ఏమీ లేదు**

**- వైకాపా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వెన్నుపోటుకు ప్రభుత్వ రెండేళ్ల కాలం**

**పులివెందుల- సూర్య వాస్తవం**

అబద్ధపు హామీలతో ప్రజలను వంచించి, అధికార పీఠాన్ని అధిరోహించిన కూటమి ప్రభుత్వం ప్రచార ఆర్భాటాలతో కాలం గడపడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని సోమవారం నిర్వహించిన కూటమి ప్రభుత్వ వెన్నుపోటుకు రెండేళ్ల కాలం కార్యక్రమంలో వైకాపా నాయకులు పేర్కొన్నారు. వైకాపా అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందులలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి, చవ్వా దుష్యంత్ రెడ్డి,తొండూరు మండల ఇన్చార్జి వైయస్ మధుసూదన్ రెడ్డి, సింహాద్రిపురం మండల అధ్యక్షుడు దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్, హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణం ఉపాధ్యక్షుడు పార్నపల్లి , కిషోర్ మరియు ఇతర పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ నేతలు కార్యకర్తలు పులివెందులలోని వైయస్సార్ ఆడిటోరియం నందు నల్ల బెలున్లతో నిరసన మరియు చంద్రబాబు రాక్షస పాలన పై




ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించి కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో తన అనుచర వర్గాలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రయాసలు పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ, ఇతర వైసీపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా దత్త పాదుక క్షేత్రంలో అనఘాష్టమి వ్రతం



**పామిడి –సూర్యవాస్తవం:**పామిడి పట్టణంలోని శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం ( ఎస్ జి ఎస్ ఆశ్రమం)లో సోమవారం శ్రీ అనఘాష్టమి వ్రతం పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్యానుగ్రహంతో, పూజ్య శ్రీ బాల స్వామీజీ వారి ఆదేశానుసారం భక్తిశ్రద్ధలతో ఘనంగా అమరేంద్ర అర్చకుల చేత నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా భక్తులు అనఘాష్టమి వ్రతం, మహా మంగళ హారతిలో పాల్గొని ప్రత్యేక తోరం (రక్ష) స్వీకరించి గురుదేవుల అనుగ్రహాన్ని పొందారు. అనంతరం తీర్థప్రసాద, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన సేవాకర్తలు, శ్రీ గురు దత్త సేవా సమితి కార్యవర్గ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో దత్త భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు గురు దత్త సేవా సమితి, శ్రీ అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రం, పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన 'నవచేతన' శిక్షణ కార్యక్రమం

### - చిన్నారి లోపాలను ముందే గుర్తిస్తేనే.. ఉజ్వల భవిష్యత్తు!



**ఉరవకొండ –సూర్య వాస్తవం:** పుట్టిన బిడ్డ నుండి ఆరేళ్ల వయస్సు గల పిల్లలలో వచ్చే వైకల్యాలను, ఎదుగుదల లోపాలను, అలాగే అభివృద్ధి ఆలస్యాలను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారుల పిలుపునిచ్చారు. విడపనకల్లుమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండు రోజుల పాటు నిర్వహించే 'నవచేతన' శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో బీఎన్ శ్రీదేవి, విడపనకల్లు తహసీల్దారు డీ. వెంకటే్వరమ్మ సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందస్తు గుర్తింపు పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వారిలోని శారీరక, మానసిక లోపాలను చిన్నప్పుడే గుర్తించి చికిత్స అందించాలని అధికారులు స్పష్టం చేశారు.అంగన్‌వాడీ కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో పిల్లల ఎదుగుదలను ఎలా పర్యవేక్షించాలనే అంశంపై ఈ 'నవచేతన' శిక్షణా తరగతులు అవగాహన కల్పిస్తాయి. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పుష్ప, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్పావతి, విజయకుమారి, పద్మ మరియు స్థానిక అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీ వేరుశనక్కాయల పంపిణీ

### - మండల వ్యవసాయ అధికారి వి.చెన్నా రెడ్డి



**పులివెందుల –సూర్య వాస్తవం:** పులివెందుల మండలంలో రైతులు సబ్సిడీ వేరుశనక్కాయల కొరకు రేపటినుండి రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వి చెన్నారెడ్డి తెలిపారు పులివెందుల మండలానికి 120 క్వింటాళ్ల వేరుశనగ కాయలు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. వీటిని 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తామని తెలిపారు. క్వింటాలు పూర్తిగా రూ 10200 కాగా సబ్సిడీ రూ 4080 ఫోను రైతు వాటా రూ 6120 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి రైతుకు విస్తీర్ణం ఆధారంగా గరిష్టంగా 90 కిలోల అందిస్తామని తెలిపారు. మండలంలో వేరుశనగ సాగు చేసే రైతులు తమ యొక్క భూమి పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే వేరుశనక్కాయలు పంపిణీ చేస్తామని తెలిపారు.

# మానవుని సేవయే మాధవుని సేవ

### - అంధుల ఆశ్రమం అన్న దానం కేకు కటింగ్



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణము కచేరీ రోడ్డు గీత మందిరం పక్కన ఉన్న శ్రీ వీర నారాయణా స్వామి అంధుల ఆశ్రమం యందు పులివెందుల అర్బన్ సిఐ శ్రీరామ్ పుట్టిన రోజు సందర్భంగా అనంత పురం జిల్లా నివాసి తరిమల బాగ్య లక్ష్మి , వెంకటేశ్ మిత్ర బృందం అన్నదానము ఏర్పాటు చేశారు ముందుగా కేకు కటింగ్ చేసి అంధులకు పంచారు . సందర్భంగా సి ఐ.శ్రీ రామ్ నిండు నూరేళ్ళు అయాసు ఆరోగ్యమూ ఉండాలి అంధుల ప్రార్థన చేసి ఆశీర్వ దించారు. శ్రీ రామ్ మాట్లాడుతూ మానవుని సేవ యే మాధవుని సేవ అంధుల జీవితంలో చిరు దీపమే జీవితం వెలుగించూ అని సందేశం తెలిపి ప్రతి ఒక్కరూ చేతనైనా సహాయము చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీను వాసులు ,భాష, మరికొందరు ఆశ్రమం నిర్వాహకులు అనిమేల రామ మోహన్ పాల్గొన్నారు.

# గ్రామీణ బ్యాంకుపై కడప గ్రీవెన్స్ సెల్ లో గుణకనపల్లి రైతుల ఫిర్యాదు



**లింగాల – సూర్య వాస్తవం :**లింగాల మండల పరిధిలోని గుణకనపల్లి గ్రామ అరటి రైతులు సోమవారం కడప కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో మండల కేంద్రమైన లింగాలలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అధికారులపై ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే గత ఏడాది మే మాసంలో వీచిన రాకాసి గాలులకు గుణకనపల్లి గ్రామంలో భారీగా అరటిపంట నేలకొరిగింది. అప్పట్లో స్థానిక ఉద్యానవన శాఖ అధికారులు నివేదికలు తయారుచేసి జిల్లా కలెక్టర్ కు అందజేయడంతో రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని కూడా మంజూరు చేసింది. గతంలో ఏపీజీబీ బ్యాంక్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ మారడంతో ఆ బ్యాంకులో ఖాతాలు ఉన్న వారికి ఇప్పటికీ గత ఏడాది నష్టపరిహారము అందలేదు. ఈ విషయమై ఉద్యానవన శాఖ అధికారులను అడగగా తాము రైతుల అకౌంట్ నెంబర్లు , బ్యాంకు కోడ్ నెంబరు అందించడం జరిగిందని, నష్టపరిహారం డబ్బులు కూడా అందులో పడ్డాయని తెలిపారు.

**బ్యాంక్ అధికారుల తప్పిదంతో రైతన్నలు ఇబ్బందులకు గురవుతున్నారు:**

గత కొన్ని మాసాల క్రితం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ తోపాటు మరికొన్ని బ్యాంకులను కలిపి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పాటు చేశారు. దీంతో ఐ ఎఫ్ ఎస్ సి కోడ్ నెంబరు మారిపోవడంతో బాధిత రైతుల అందవలసిన నష్టపరిహారము ఇప్పటివరకు అందలేదు. పలుమార్లు లింగాలలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చుట్టూ తిరుగుతూ అధికారులను ప్రసన్నం చేసుకున్నప్పటికీ రైతులకు ఇప్పటివరకు గత ఏడాదికి సంబంధించిన నష్టపరిహారము అందలేదు. బ్యాంకు వారు తమ తప్పును సరిదిద్దుకొని రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాల్సింది పోయి ఏమి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో విసిగి వేసారిన గుణకనపల్లి అరటి పంట నష్టపరిహారం అందని బాధిత రైతులు కడప కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ లో సోమవారం(8వతేది) ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీలైనంత త్వరగా నష్టపరిహారం సొమ్మును మీ ఖాతాల్లో పడేవిధంగా సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి చర్యలు చేపడుతామని గ్రీవెన్స్ సెల్ అధికారి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బెస్త రాజశేఖర్ తో పాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరాలపై పోలీసుల మెరుపు దాడి

### - ఐదుగురు అరెస్ట్, రూ.80 వేలు స్వాధీనం!



**తాడిపత్రి – సూర్య వాస్తవం :**మండల పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న జూదం (పేకాట) తావులపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. గోసువారిపల్లి గ్రామ శివారులలో భారీగా పేకాట నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారం మేరకు, సీఐ శివగంగాధర్ రెడ్డి నేతృత్వంలోని ప్రత్యేక పోలీస్ బృందం,అక్కడ అకస్మాత్తుగా దాడులు చేసింది.నంద్యాల జిల్లాకు చెందిన ఐదుగురు జూదరులు అరెస్ట్ఈ దాడుల్లో గూఢచారి సమాచారం నిజమని తేలింది. పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారంతా నంద్యాల జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. నిందితులుతిరుపాల్ రెడ్డి,మల్లేశ్వర్ రెడ్డి, బాషా,గుర్రప్ప, నాగభూషణ్, నిందితుల వద్ద ఆట స్థలం నుంచి పోలీసులు రూ. 80,150 నగదును, పేకాట సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.పోలీస్ హెచ్చరిక: మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, జూదం నిర్వహించినా సహించేది లేదని, నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.ఈ అకస్మాత్తు పోలీస్ దాడితో తాడిపత్రి, గోసువారిపల్లి పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది.

# గుత్తి మున్సిపల్ కార్యాలయంలో యోగా ట్రైనర్లకు శిక్షణా కార్యక్రమం



**గుత్తి –సూర్య వాస్తవం:** గుత్తి పట్టణం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మా కంగా ప్రవేశపెట్టనున్న యోగాంధ్ర 2026 లో భాగంగా గుత్తి కోట పర్యాటక కేంద్రంగా కార్యక్రమాలు జరుపు కొనుట కొరకుగాను ఈరోజు ప్రారంభ కార్యక్రమం జరిగినదని గుత్తి మున్సిపల్ కమీషనర్ బి.జబ్బార్ మి యా ప్రకటన ద్వారా తెలియజేశా రు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గుత్తి కోట పర్యాటక కేంద్రంగా గు ర్తింపు పొందిన తరువాత యోగాంధ్ర ఉత్సవాలు జూన్ 7.2026 నుం డి జూన్ 20-2026 వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించబడును. జూన్ 21,2026 వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడును న్నాయి.అందులో భాగంగా ఈరోజు గుత్తి మున్సిపల్ ఆఫీజు యందు క మీషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వ ర్యంలో యోగా గురువు కృష్ణచే యోగా ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం జరి గినది.ఈ శిక్షణ అనంతరం ప్రతి సచి వాలయం పరిధిలో పట్టణ ప్రజలకు శిక్షణ కార్యక్రమాల రిజిస్ట్రేషన్లు పూ ర్తి చేసి యోగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు. మరీ ముఖ్యముగా రేపు అ నగా 09.06.2026 నాడు ఉద యం 7.30 గంటలకు గుత్తి కోట వ ద్ద గల ఆర్కియాలాజీ ఆఫీజు ప్రాం గణం యందు యోగా కార్యక్రమాలు జరుపబడుచున్నవి.కావున గుత్తి పట్టణ ప్రజలు,ప్రజా ప్రతినిధులు,స్వ చ్ఛంద సంస్థలు,అన్ని ప్రభుత్వ కా ర్యాలయం అధికారులు,సిబ్బంది, మున్సిపల్ సచివాలయ సిబ్బంది రేపు జరగబోయో యోగా కార్యక్ర మానికి హాజరు కావాలని ఈ ప్రకట న ద్వారా కోరడమైనదని మున్సిప ల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తె లియజేశారు.ఈ కార్యక్రమం మున్సి పల్ అధికారులు,సీనియర్ అసిస్టెం ట్లు,జూనియర్ అసిస్టెంట్లు,మెప్మా అ ధికారులు, మున్సిపల్ సిబ్బంది,స చివాలయ సిబ్బంది,గుత్తికోట పరి రక్షణ సమితి గుత్తికోట విజయ భా స్కర్ పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో ప్రతి బిఎల్‌ఏ కీలక పాత్ర పోషించాలి

### - ఎన్నికల కమిషన్‌సర్ సర్వేపై సమగ్ర అవగాహన అవసరం: మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల – సూర్య వాస్తవం :**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిమిత్తం ఎన్నికల కమిషన్ చేపట్టిన "సర్" సర్వేపై ప్రతి నాయకుడు, కార్యకర్త, బూత్ స్థాయి ఏజెంట్లు తప్పనిసరిగా అవగాహనా కలిగి ఉండాలి.

సోమవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో వేముల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ బిఎల్‌ఏ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నాను. బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ,బి ఎల్ ఏల బాధ్యతలపై కార్యకర్తలకు అవగాహన కల్పించి పార్టీ బలోపేతం చేయడానికి అందరం కలిసి కృషి చేయాలని దిశా నిర్దేశం చేసిన తుంగభద్ర ప్రాజెక్టు హైల్ కెనాల్ చైర్మన్ ,వేముల మండల పరిశీలకుడు మారెడ్డి జోగిరెడ్డి టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి నియోజకవర్గ పరిధిలోని బూత్ లకు సంబంధించి జూన్ 15 నుంచి జూలై 15 వరకు చేపట్టనున్న ఈ ప్రక్రియలో.. అర్హులైన ఓటర్లను నమోదు చేసి, ప్రతి ఓటరుతో ఫారం-2 సక్రమంగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వేముల మండల ఇంచార్జ్ బ్రహ్మయ్య,శ్రీనాథ్ రెడ్డి, శివరాం రెడ్డి ,భాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి యాదవ్ ,రమణారెడ్డి, నాగ భూషణ్ రెడ్డి ,కస్తూరి రామన్న (ఏసు) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టొమోట ప్రాసెసింగ్, జోడింపుపై నైపుణ్యశిక్షణా కార్యక్రమం



**పులివెందుల రురల్ –సూర్య వాస్తవం :** పులివెందుల ఆహార సాంకేతిక కళాశాలలో "టొమోట ప్రాసెసింగ్, విలువ జోడింపుపై నైపుణ్య అభివృద్ధి" అనే ఐ.సి.ఏ.ఆర్ షెడ్యూల్డ్ కుల ఉప ప్రణాళిక ప్రాజెక్ట్ లో భాగంగా రెండవ శిక్షణా కార్యక్రమం సోమవారం జూన్ 08న ఘనంగా జరిగింది.

ఈ శిక్షణా కార్యక్రమానికి ఎద్దుల యేని గ్రామం, పులివెందుల మండలం పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల మహిళలు, యువత, రైతులు కళాశాలకు విచ్చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం పులివెందుల ఆహార సాంకేతిక కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్. అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా పులి వెందులకు సంబంధించిన సిటీ మిషన్ మేనేజర్, మెప్మా అధికారిణి నాగలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాజెక్ట్ ఇంచార్జ్ ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ... టమాటో ధర గిట్టుబాటు కానప్పుడు, టొమాటోను ప్రాసెస్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులైన టమాటో సాస్, కెచప్ తయారుచేసి అమ్మడం ద్వారా టమాటో ఆదాయ వనరుగా మారుతుందని పేర్కొన్నారు. ఇటువంటి సౌర శక్తితో ఆధారంగా నడిచే కోల్డ్ స్టోరేజ్ రూమ్ పండ్ల రైతులకు ఉపయోగమని, పంటను ఎక్కువ కాలం నిల్వ ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలోని నిపుణులచే తయారు చేయబడిన ట్రైనింగ్ మాన్యువల్ బుక్ లెట్ ను ఎస్సీ కులాల అభ్యర్థులకు ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇంచార్జ్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్. అరుణ, కళాశాల ప్రాజెక్ట్ ఇన్చార్జ్ ఇంజినీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, పీడి డాక్టర్ రాజశేఖర్, ఎద్దులయేని గ్రామం నుండి ఔత్సాహిక ఎస్సీ అభ్యర్థులు, పులివెందుల మండల పరిసర ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక ఎస్సీ కులాల వారు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మెల్ బోర్న్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

## - నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**అనంతపురం – సూర్య వాస్తవం :** తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని సింగనమల ఎమ్మెల్యే బండార శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ నగరంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి మరియు ప్రముఖ నటుడు, తెలుగుదేశం పార్టీ పొలిటి బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ , ఎమ్మెల్సీ కావలి గ్రీష్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ, విదేశీ గడ్డపై ఎన్ఆర్ఐ టీడీపీ కుటుంబ సభ్యులతో కలిసి మహానేత ఎన్టీఆర్ జయంతి, నందమూరి బాలకృష్ణ గారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, తెలుగు వారి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాలు నేటికీ కోట్లాది మంది ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా ప్రజలకు సేవ చేయడంలో, సామాజిక కార్యక్రమాల్లో ముందుండే నందమూరి బాలకృష్ణ సేవా దృక్పథం యువతకు ఆదర్శమని అన్నారు. ప్రపంచంలోని ఏ మూలలో ఉన్నా తెలుగు వారి ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తున్న ఎన్ఆర్ఐ తెలుగుకుటుంబ సభ్యుల సేవలు అభినందనీయమని తెలిపారు. విదేశాల్లో




నివసిస్తున్న తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విదేశాల్లో ఉన్న తెలుగు వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు యువత, ఎన్ఆర్ఐలతో నిరంతరం అనుసంధానమై వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తూ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నారని పేర్కొన్నారు. విదేశాల్లో ఉన్న తెలుగు కుటుంబాలు రాష్ట్ర పురోగతికి, తెలుగు జాతి ఖ్యాతి పెంపొందించడానికి చేస్తున్న నారా లోకేష్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని పెంపొందించిన మహనీయుల స్ఫూర్తి ఎల్లప్పుడూ తమకు మార్గదర్శకంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, తెలుగు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించడంతో పాటు నందమూరి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ




**నంద్యాల –సూర్య వాస్తవం :** నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు" విస్తృత స్థాయి సమావేశంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని పేర్కొన్న ఆమె, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై మరింత విశ్వాసం పెంపొం దించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషితోనే పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.



స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సుజాతమ్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి బలమైన మద్దతు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంచార్జ్,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు,జిల్లా ఎమ్మెల్యేలు, ప్రతినిధులు, చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెత్త కుప్పగా మారిన వేంపల్లె మెయిన్ బజార్

### - పది రోజులుగా తొలగించని చెత్త.- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**వేంపల్లె –సూర్య వాస్తవం:** వేంపల్లె పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతం గత పది రోజులుగా చెత్త కుప్పగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగింపులో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు.కార్మికులకు జీతాలు చెల్లిస్తున్నప్పటికీ పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి మెరుగుదల కనిపించడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి నాయకులు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.పంచాయతీ అధికారులు కార్యాలయానికే పరిమితమై క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టడం లేదని స్థానికులు మండిపడ్డారు. పంచాయతీ పదవుల కోసం పోటీపడుతున్న నాయకులు ముందుగా గ్రామంలో పేరుకుపోయిన చెత్త సమస్యపై దృష్టి సారిస్తే ప్రజల విశ్వాసం పొందగలరని పలువురు అభిప్రాయపడ్డారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి నాయకులు, పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి మెయిన్ బజార్ ప్రాంతంలో పేరుకు పోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# బొలెరో వాహనం ఢీకొని 20 గొర్రెలు మృతి



**లక్కిరెడ్డిపల్లె –సూర్య వాస్తవం :** మండలంలోని లక్కిరెడ్డిపల్లె సమీపంలోని దాసిరెడ్డి మిట్టన ఆదివారం అర్ధరాత్రి బొలెరో వాహనం గొర్రెల మందపై దూసుకెళ్లగా 10 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా మరొక 10 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యి తెల్లవారి 9 గంటలకు మృతి చెందినట్లు గొర్రెల యజమాని బోడయ్య దశరథ లు తెలిపారు. సర్వేపల్లి మండలం రైతు కుంట గ్రామం గుంట కింద పల్లి చెందిన గొర్రెల కాపరులు సంబేపల్లి ప్రాంతంలో గొర్రెలకు మేత లేకపోవడంతో లక్కిరెడ్డిపల్లి మండలంలో ఈ మధ్యన కురిసిన వర్షానికి మేత పడిందని దాదాపు రెండువేల గొర్రెలు మేపు కోసం లక్కిరెడ్డిపల్లికి వస్తుండగా దాసిరెడ్డి మిట్ట వద్ద ఈ సంఘటన చోటు చోటు చేసుకుంది.బొలెరో వాహనం వేంపల్లి నుంచి రాయచోటి వైపు వస్తుండగా గొర్రెల మంద రాయచోటి వైపు నుంచి లక్కిరెడ్డిపల్లి వైపు వస్తుండగా ఈ సంఘటన చోటు చేస్తుందని గొర్రెల యజమానులు తెలిపారు. ఈ మేరకు ఉదయాన్నే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పశువుల కాపరులు తెలిపారు.ఏది ఏమైనా 20 గొర్రెలు మూడు లక్షల 50 వేల రూపాయలు ఖరీదు అవుతాయని నిరుపేదలకు అన్యాయం జరిగిందని వారు వాపోయారు. ఏదేమైనా పరిహారము అందించాలని వాళ్లు కోరారు.


## స్థానిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

**నంద్యాల –సూర్య వాస్తవం :** నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా ప్రభుత్వానికి రెండేళ్లు" విస్తృత స్థాయి సమావేశంలో డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి ఎంతో కీలకమని పేర్కొన్న ఆమె, ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీపై మరింత విశ్వాసం పెంపొం దించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి కృషితోనే పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.స్థానిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేసి పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని సుజాతమ్మ పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి బలమైన మద్దతు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఇంచార్జ్,ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారు,జిల్లా ఎమ్మెల్యేలు,ప్రతినిధులు,చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయ పునఃనిర్మాణంకు దాతలు చేయూతనివ్వండి



**పామిడి– సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పరిధిలోని పామిడి పట్టణంలో గల శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవాలయము పూర్వం 500 సంవత్సరాల క్రితం వెలసి మహాప్రసిద్ధి చెందిన అతి పురాతన దేవాలయం. ప్రస్తుతం ఆ దేవాలయం శిథిలావస్థకు చేరుకుంది. అందుకని ఆలయ పునఃనిర్మాణంను నిర్మించదలచామని ఆలయ కమిటీ, అర్చకులు పురుషోత్తం భక్తులుకు తెలిపారు. ఇందులకు దేవాదాయశాఖ వారు సి జి యఫ్ నిధుల కింద 1కోటి 60 లక్షలు మంజూరు చేశారని, దీనికి మ్యాచింగ్ గ్రాంట్ 40 లక్షలు భక్తుల ద్వారా విరాళాలు సేకరించవలసి ఉన్నదని వారు తెలిపారు. కావున దేవాలయ పునఃనిర్మాణమునకు విరాళాలు ఇచ్చి స్వామివారి కృపకు పాత్రులు అవుతుందని మనవి చేసుకున్నారు. పవిత్రమైన దైవ కార్యమును సద్వినియోగం చేసుకోవాలని భక్తాదులను కోరారు.

# గుత్తిలో పోలీస్ పెట్రోల్ బంక్‌కు శంకుస్థాపన చేసిన జిల్లా ఎస్పీ జగదీష్



**గుత్తి – సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో సత్రంమిట్ట దగ్గర ప్ర భుత్వ ఆసుపత్రి ఎదురుగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూ.95 లక్షల ని ధులతో నూతనంగా నిర్మిస్తున్న పె ట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా ఎస్పీ జగదీష్ 08.06.2026 సోమవారం భూమి పూజ చేశారు.ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ సి బ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కుని ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చే స్తున్నట్లు తెలిపారు.బీపీసీల్ భాగ స్వామ్యంతో ఈ ప్రాజెక్టు అమలు చేస్తున్నామని చెప్పారు.ఈ బంక్ పోలీస్ వాహనాలకు మాత్రమే కా కుండా సాధారణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుందని,నాణ్య మైన ఇంధనం అందించడమే లక్ష్య మని ఆయన పేర్కొన్నారు.పోలీస్ వాహనాలకు దూర ప్రాంతాలకు వె ళ్లాల్సిన అవసరం లేకుండా సమ యం ఆదా అవుతుందని తెలిపారు. విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి ఇం ధనం అత్యవసరమని,ఈ బంక్ ద్వా రా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం కలుగుతుందని అన్నారు.నిర్మాణ పనులు సకాలం లో,నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో అనంత పురము జిల్లా ఎస్పీ జగదీష్,అద నపు జిల్లా ఎస్పీ ఇలియాజ్ భాష, డీఎస్పీ శ్రీనివాసులు,గుత్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామారావు,సబ్ ఇన్స్పె క్టర్ సురేష్,పోలీస్ శాఖ అధికారు లు, సిబ్బంది,బీపీసీఎల్ ప్రతినిధులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గార్లదిన్నె మండల కేంద్రం జంబులదిన్నె పి ఎ సి ఎస్‌లో ఎరువులు పంపిణీ




**గార్లదిన్నె – సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కేంద్రంలో సొసైటీ గోడౌన్‌లో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ , ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానయుడు, సీనియర్ నాయకుడు రామలింగారెడ్డి, కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సంఘం. ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు సరసమైన ధరలకు అందించాలని ఈ కార్యక్రమం ప్రారంభించాము త్వరలోనే నూతన భవనం ప్రారంభం చేసుకొని భవిష్యత్తులో పురుగుల మందులు తదితర ఎరువులను రైతులకు అందించాలనే ప్రతి రైతుకు ఏకైక లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి సీఈఓ సురేఖ రాణి , తదితర నాయకులు రైతులు పాల్గొనారు.

# రెండేళ్ల కూటమిపాలన విజయవంతం

**- వై నాగేశ్వర్ యాదవ్ ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మరియు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు**



**డోన్– సూర్య వాస్తవం:** నంద్యాల జిల్లాలో నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి ఆధ్వర్యంలో ఇంచార్జ్ మినిస్టర్ పయ్యావుల కేశవులు అధ్యక్షతన కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎంపీలు ఎమ్మెల్యేలు రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా వై. నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని. గత ప్రభుత్వం రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి చెంది అభివృద్ధి బాట పట్టారని, ఈ రెండేళ్లలో సాధించిన ప్రగతి, అభివృద్ధి, రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు కల్పన దేశంలో మరే రాష్ట్రం చేయని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు మేలు చేస్తున్న టిడిపి ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను చెప్పిన దానికంటే అదనంగా లబ్ధి చేకూర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎలాంటి అభివృద్ధి లేకుండా పతనం చేసిందని, రాష్ట్రాన్ని మూడు ముక్కలుగా విభజించేలా మూడు రాజధానులు సంకల్పంతో ప్రజలను భయాందోళనకు గురి చేశారని వారి నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకురావడానికి నిరంతర కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా రాబోవు మూడు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి ఎన్డీఏ పాలన ఏంటో కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వారికి అండగా ఎన్డీఏ ప్రభుత్వం నిలుస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

# డీఎస్సీ నియామకాలపై బహిరంగ చర్చకు సిద్ధం

**- వైసీపీ నేతలకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్**



**పులివెందుల –సూర్య వాస్తవం:** డీఎస్సీ నియామకాల ప్రక్రియపై ఎక్కడైనా సరే, ఎంతమంది వచ్చినా సరే చర్చకు సిద్ధంగా ఉన్నామని సమయము ప్రాంతము మెసేజ్ పెడితే చాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వైకాపా నేతలకు సవాల్ విసిరారు. సోమవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు వైకాపా నాయకత్వం అనేకదారులను ఎన్నుకున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో అధికారులు మరియు న్యాయనిపుణుల సహకారంతో అన్ని అడ్డంకులను అధిగమించి డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసి నిరుద్యోగ యువత ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం విశేష కృషి చేసిందని అయినప్పటికీ నియామకాలపై వైకాపా చేస్తున్న ఆరోపణ అయినటువంటి స్పోర్ట్స్ కోటాలో అనర్హులకు అవకాశం, డబ్బులు చేతులు మారినట్లు, కాపీయింగ్ జరిగినట్లుగా, మెరిట్ స్పోర్ట్స్ కోటలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు సంబంధం లేకుండా స్కూల్ అసిస్టెంట్లు మరియు ఎస్ జి టి లకు అదేవిధంగా టెట్ అర్హత లేకుండా ఎక్కడైకానీ ఒక్క ఉద్యోగం ఇచ్చినట్లు నిరూపించేందుకు ఎక్కడైనా బహిరంగ చర్యకు సిద్ధంగా ఉన్నామని, తాడేపల్లి ప్యాలెస్, విజయవాడ బెంజ్ సర్కిల్, కడప కోటిరెడ్డి సర్కిల్, కర్నూలు కొండారెడ్డి బురుజు మీకు ఇష్టమైనటువంటి ఇడుపులపాయ అయినా డేటు మరియు సమయము మెసేజ్ పెడితే చాలని చర్చ సమయంలో మీరు అక్రమాలపై నిరూపించగలిగితే మేం చేసిన చాలెంజ్ కి సిద్ధంగా ఉన్నామని అదేవిధంగా మీరు సిద్ధంగా ఉన్నారా లేదో మీడియా ముఖంగా తేల్చి చెప్పాలని వైకాపా నేతలను హెచ్చరించారు.


# అంగన్వాడీ టీచర్లకు స్క్రీనింగ్ టెస్ట్ శిక్షణ

**బ్రహ్మంగారిమఠం –సూర్య వాస్తవం :** మండలం కేంద్రంలోని కంది మల్లాయపల్లి జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో మండల స్థాయి అంగన్వాడీ టీచర్ లకు ఏ ఐ ఆధారిత స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమం న కు,53 మంది అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ ముంతాజ్ బేగం వైద్యాధికారి సంపంత్ మాట్లాడుతూ ఏఐ సాంకేతిక వినియోగం పిల్లల అభివృద్ధి మరియు స్క్రీనింగ్ ప్రక్రియలో ఏఐ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అంగన్వాడి టీచర్లకు చిన్నారుల ఆరోగ్య,అభివృద్ధి సమస్యలను ప్రారంభ దశలోని గుర్తించేందుకు ఏ ఐ ( ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) ఆధారిత స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణపై ప్రత్యేక శిక్షణ,చిన్నారుల శారీరక మానసిక మరియు సంబంధిత సమస్యలను సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వేగంగా గుర్తించే విధానాలను అంగన్వాడి కేంద్రాలలో సేవలు పొందుతున్న చిన్నారులకు సేవలు అందించడంలో ఈ స్క్రీనింగ్ టెస్ట్ ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లకి యాప్ వినియోగం డేటా నమోదు ప్రక్రియ ఫలితాల విశ్లేషణ తదితర అంశాలపై ప్రయోజిక శిక్షణ అందించడమైనది చిన్నారుల అభివృద్ధిలో ఏమైనా లోపాలు గుర్తించినట్లయితే వెంటనే సంబంధిత వైద్య సేవలకు అనుసంధానం చేయాలని సూచించారు. పిల్లల అభివృద్ధి, స్క్రీనింగ్ ప్రక్రియ ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమశీలోసూపర్వైజర్స్ ప్రత్యూష, సుబ్బరత్న, వరలక్ష్మి సౌజన్య, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# రైతు కన్నీరు పెట్టుకున్న కనకరించని శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం!!

- 50 వేల రూపాయలు కడతానే విద్యార్థులకు కాట్!!!
- కలెక్టర్ సారు....శ్రీ చైతన్య విద్యాసంస్థల మాఫియా నుండి జిల్లా విద్యార్థులను, తల్లిదండ్రులను రక్షించండి!!!!
- కాట్ బుకింగ్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం
- జిల్లా కలెక్టర్కి ఏఐఎస్బి వినతి



**అనంతపురం – సూర్య వాస్తవం :** ఫీజుల కోసం విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు అనంతపురం జిల్లా కలెక్టర్‌కి ఏఐఎస్బి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అక్రమ అడ్మిషన్లు నిర్వహిస్తూ విద్యార్థి తల్లిదండ్రులు మభ్యపెట్టి ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ముందుగా విద్యార్థులకు కాట్ కావాలంటే ముందుగానే మా శ్రీ చైతన్య విద్యాసంస్థలకు 50 వేల రూపాయలు చెల్లించాలని విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భయాందోళనకు గురి చేస్తున్నారు అన్నారు .. అనంతపురం జిల్లాలో వర్షాలు లేక సరైన పంటలు పండక అరకొరకుగా పండిన పంటలకు కనీస గిట్టుబాటు ధరలు లేక అనంతపురం రైతులు, ప్రజానీకం రకరకాల ఇబ్బందులు పడుతున్న సందర్భంలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు మాత్రం మీ రైతు కష్టాలు మీ బాధలు మాకు అవసరం లేదు 50వేల రూపాయలు ముందుగానే ఫీజు చెల్లిస్తానే మీకు కాట్ ఇస్తాం అంటూ విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రైతు కన్నీరు పెట్టుకున్న శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం మాత్రం విద్యా సంవత్సరం ప్రారంభం కాకనే 50 వేలు ఫీజు కట్టాలని విద్యార్థి తల్లిదండ్రులను వేధిస్తున్నారు.. కావున శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...అనంతపురం శివారులో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతనంగా నిర్మిస్తున్న భవనాలు ఇంకా పనులు జరుగుతున్న సందర్భంలోనే ఆ భవనాలకు విద్య శాఖ అధికారులు షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వడం ఏందని ప్రశ్నించారు.. ఆ భవనాలు పూర్తికాకముందే షిఫ్టింగ్ పర్మిషన్ ఇవ్వచ్చా అని వారు విద్యాశాఖ అధికారులను ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వ నిబంధనలు పాటించినటువంటి శ్రీ చైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని అనంతపురం జిల్లాలో ఉన్న ప్రజానీకాన్ని విద్యార్థులని శ్రీ చైతన్య విద్య మాఫియా నుండి కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి నగర అధ్యక్షుడు ఇంతియాజ్, నగర ప్రధాన కార్యదర్శి గౌతమ్, మనోజ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# పి జి ఆర్ ఎస్ అర్జీలను గడువులోగా నాణ్యత తో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం:** పి జి ఆర్ ఎస్ అర్జీలనుగడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు.మదనపల్లి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు.. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యతగా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఎలాంటి పెండింగ్ లేకుండా అర్జీలను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని, ఇందులో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. బియాండ్ ఎస్–ఎల్ఏ పరిధిలోకి అర్జీలు వెళ్లకుండా నిర్దేశిత గడువులోపు అత్యంత నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

మదనపల్లి మండలం, బసిని కొండకు చెందిన మాదిపాటి ఉత్తన్న గ్రామం పరిధిలోని సర్వే నంబర్లు 882/1నందు 0.06 సెంట్లు,880/1 నందు 0.19 సెంట్లు,881/2నందు 0.09 సెంట్లు,897/1నందు 0.01 సెంట్ల భూమిని తేదీ. 26.07.2013నాడు పుంగనూరు కు చెందిన వెంకటరమణ వారి నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, భూమి నా ఆధీనంలోని ఉన్నదని పై సర్వే నెంబర్లు భూమి ఆన్లైన్లో తన పేరుపై నమోదు చేయాలని పలుమార్లు వీఆర్వో తాసిల్దారులకు విన్నవించుకోవడం జరిగిందని ఈ విషయమై తమరు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

బీ కొత్తకోట మండలం, బిరంగి గ్రామపంచాయతీ పరిధిలోని మొరవపల్లి కు చెందిన పి నరసింహులు తనకు 2018 సంవత్సరంలో గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇల్లు శాంక్షన్ అయిందని దానిని పూర్తి చేయడం కూడా జరిగిందని ప్రభుత్వం నుండి ఒక బిల్లు మాత్రమే మంజూరు చేశారని మిగతా బిల్లులు మాకు జమ కాలేదని చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నామని తమరు ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

మదనపల్లి టౌన్ లోని సైదాపేటకు చెందిన పఠాన్ మహమ్మద్ రైహన్ తన ఆధార్ కార్డు నందు పఠాన్ బదులుగా పట్టణ అని వచ్చిందని తండ్రిగారి పేరు నందు కూడా అలాగే వచ్చిందని ఎన్ని ఆధార్ సెంటర్లు తిరిగిన సర్ నేమ్ మార్చడానికి వీలు కాలేదని ఈ విషయమే తమకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 326 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులారా మా ఇండ్లను కొనండి, ఇక్కడ మేము జీవించలేము

**- 50 ఇల్లకు మురికి నీరు వల్ల అనారోగ్యాలు**



**పామిడి– సూర్య వాస్తవం :** స్థానిక పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల 20వ వార్డుకు చెందిన ఎల్ఐసి ఖాజ, మండ్లరాజుల స్వగృహాల ప్రాంతంలో దాదాపు 50 ఇల్ల నివాసకులు మురికినీరు దుర్గంధం తాళలేక ఉన్నామని, వీటివల్ల నివాసము ఇళ్లలోనికి ఈగలు, దోమలు, విషసర్పాలు, కీచకాలు, పందులు ప్రవేశించడంతో దీర్ఘకాల అనారోగ్యాలతో జీవించలేక, బ్రతకలేక, ప్రాణాలు అరచేతిలో ఉంచుకొని కొట్టుమిట్టాడుతున్నామని ఆనివాసాల ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చెందిన వారు కాయ కష్టములతో జీవించున్నారు. రాత్రి పగళ్ళు కష్టపడిన వారి కష్టార్జితులతో స్వగృహాలు నిర్మించుకున్నామని,1నుంచి 12 సముక్షరాల లోపుగల పిల్లలు దాదాపు 100 మంది పిల్లలు పైగా ఈనివాసాలలో ఉన్నారని, మా నివాసాల మధ్య పామిడి పట్టణంలోని మురికినీరు, వర్షపు నీరు అంతయూ చేరడంతో కుంటలను తలపించే చెరువులుగా ఏర్పడ్డాయని వాపోతున్నారు. ఈ మురికినీరు పోయే కాలువలను అగ్రవర్ణాలు,ధనికులు ఆక్రమిం చుకున్నారని, ఆ కాలువలో సంపూర్ణంగా పూడిక తీసివేత కల్పిస్తే మురికినీరు తొలగిపోయే అవకాశం ఉందని, ఈ విషయాన్ని సంబంధిత పంచాయతీ అధికారి దృష్టికి తీసుకు వెళ్లిన ప్రయోజనంలేదని, తూతూ మంత్రంతో కన్నీళ్లు తుడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. ఇదే ప్రాంతంలో సచివాలయం,అంగన్వాడికేంద్రం ఉన్నాయని, ఇక్కడ ఉన్న మురికినీరు కుంటలు పందులకు ఆహ్లాదకరమైన నివాస యోగ్య మైనదని, వీటివల్ల చిన్న పిల్లలకు మలేరియా,టైఫాయిడ్, ఏడెంగ్యూ,మెదడువాపు తదితర విష వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచిఉందని నివాసకులు ఆవేదన వ్యక్తం చేయుచున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, నియోజకవర్గం ఎమ్మెల్యే, తదితర ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకొని 50 గృహనివాసుల ప్రాణాలను కాపాడవలసినదిగా అర్థిస్తున్నారు. అలాగే సంబంధిత అధికారులపై తక్షణ చర్యలు తీసుకొని మాకు న్యాయం చేకూర్చాలని,లేదంటే మా గృహాలను కొనుగోలు చేస్తే ఈప్రాంతం వదిలి వేరే ప్రాంతంలోనైనా నివాసాలు నిర్మించుకుంటామని ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం కురిసిన చిన్నపాటి వర్షానికి కుంటలను తలపించే మురికినీరు చేరడంతో అక్కడి నివాసకులు సతమతమవుతున్నారు.

# 'పెద్ది' కథ వినగానే దర్శకుడు బుచ్చిబాబును కౌగిలించుకున్నా: రామ్ చరణ్

- పెద్ది సినిమా సక్సెస్‌పై థాంక్యూ మీట్ నిర్వహించిన చిత్రబృందం
- నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 292 కోట్ల గ్రాస్ వసూళ్లు
- జగపతి బాబు నటన చూసి కదిలిపోయానన్న రామ్ చరణ్
- నిజాయతీతో చేసిన ప్రయత్నానికి విజయం దక్కుతుందన్న మెగా పవర్ స్టార్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటించిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. గ్రామీణ క్రీడా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 292 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం సోమవారం హైదరాబాద్‌లో 'థాంక్యూ మీట్' నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సానా, నిర్మాతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ మాట్లాడుతూ, చిత్ర యూనిట్‌కు, మీడియాకు మరియు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా కోసం చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేశారని, 185 రోజుల షూటింగ్ సమయంలో నిర్మాతలు నిరంతరం సెట్‌లోనే ఉండి వెన్నుదన్నుగా నిలిచారని ఆయన గుర్తుచేసుకున్నారు. తెరపై జగపతి బాబు నటన తనను ఎంతగానో కదిలించిందని, ఆయన పెర్ఫార్మెన్స్ చూసి తాను భావోద్వేగంతో కదిలిపోయానని చరణ్ తెలిపారు. నిజాయతీతో కూడిన ప్రయత్నానికి తప్పక విజయం వరిస్తుందని ఈ సినిమా మరోసారి నిరూపిం చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



దర్శకుడు బుచ్చిబాబు సానా కథ వినిపించిన వెంటనే, ఆయన ప్రతిభకు ముచ్చటపడి ఆయన్ని కౌగిలించుకుని మరీ ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చానని చరణ్ వెల్లడించారు. గేయ రచయిత అనంత శ్రీరామ్‌తో పాటు సాంకేతిక నిపుణులకు, పంపిణీదారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు.

1980వ దశకంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ స్పోర్ట్స్ డ్రామా కోసం చిత్ర బృందం సుమారు రెండున్నరేళ్ల పాటు శ్రమించింది. రామ్ చరణ్ కెరీర్ లో 'ఆర్ఆర్ఆర్' ఎంతటి రికార్డు విజయాన్ని సాధించిందో తెలిసిందే. కానీ ఆ తర్వాత వచ్చిన గేమ్ ఛేంజర్ యావరేజ్‌గా నిలిచింది. ఈ క్రమంలో, రామ్ చరణ్ నుంచి వచ్చిన సినిమా కావడంతో 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, ఆ అంచనాలను మించి ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది.

# నేను ఎప్పుడో హీరోగా చేశా : తమన్

- దేవిశ్రీ ప్రసాద్ హీరో కావడంపై తమన్ కు ప్రశ్న
- దేవిశ్రీ ప్రసాద్ సినిమా బ్లాక్ బస్టర్ అవుతుందన్న తమన్
- యాక్టింగ్ చేయడం చాలా కష్టమని వ్యాఖ్య



టాలీవుడ్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తన తోటి సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ హీరోగా మారడంపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన 'ఓజీ టూర్' కాన్సర్ట్ సందర్భంగా మీడియాతో ముచ్చటించిన తమన్... తనదైన శైలిలో పంచ్‌లు వేస్తూ నెటిజన్లను, అభిమానులను ఎంతగానో నవ్వించారు. మీడియా ప్రతినిధులు తమన్‌ను ఉద్దేశించి.. "దేవిశ్రీ ప్రసాద్ హీరో అయ్యాడు. మీరు ఎప్పుడు హీరోగా నటిస్తారు?" అని ప్రశ్నించగా... ఆయన చాలా చాకచక్యంగా, సరదాగా సమాధానమిచ్చారు. "నేను ఎప్పుడో హీరోగా చేసేశాను. ఇప్పుడు దేవి వంతు వచ్చింది, తను హీరో అవుతున్నాడు. అయినా, ఆ విషయాలు మనకెందుకు?" అంటూ నవ్వేశారు. 2003లో శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'బాయ్స్' సినిమాలో తమన్ ఒక హీరోగా నటించిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.నటనకు, సంగీత దర్శకత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని చెప్తూ తమన్ కొన్ని ఫన్నీ కామెంట్స్ చేశారు. "యాక్టింగ్ చేయడం చాలా కష్టం. మండుటెండలో షూటింగ్స్ చేయాల్సి ఉంటుంది. కానీ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఉండటం దేవుడిచ్చిన వరం.. చక్కగా ఏసీ రూమ్‌లో కూర్చుని మన పని మనం చేసుకోవచ్చు" అని వ్యాఖ్యానించారు.ఇక దేవి శ్రీ ప్రసాద్ హీరోగా చేయబోయే సినిమాపై తమన్ గట్టి నమ్మకాన్ని వ్యక్తం చేశారు. ఆ సినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని జోస్యం చెప్పారు. ఈ ప్రాజెక్ట్ గురించి నిర్మాత దిల్ రాజు ఇప్పటికే తనతో చర్చించారని.. అవసరమైతే దేవి సినిమా కోసం తాను రెండు లేదా మూడు పాటలు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తమన్ ప్రకటించారు. "అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే మంచి సినిమాలు వస్తాయి" అంటూ తోటి సంగీత దర్శకుడిపై తమన్ చూపించిన ఈ స్నేహపూర్వక మద్దతుకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న బాండింగ్‌ను చూసి ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు.



# టెస్టు క్రికెట్ చరిత్రలో టీమిండియాకు అతి పెద్ద విజయం.. ఆఫ్ఘన్‌పై రికార్డు గెలుపు

- ఆఫ్ఘనిస్థాన్‌పై ఇన్నింగ్స్ 300 పరుగులతో భారత్ చారిత్రక విజయం
టెస్టు క్రికెట్‌లో టీమిండియాకు ఇదే అతిపెద్ద గెలుపు తొలి ఇన్నింగ్స్‌లో మానవ్ సుతార్,
రెండో ఇన్నింగ్స్‌లో వాషింగ్టన్ సుందర్ మాయ గిల్, కేఎల్ రాహుల్ సెంచరీలతో భారీ స్కోరు
సాధించిన భారత్ కేవలం 112 పరుగులకే కుప్పకూలిన ఆఫ్ఘన్ రెండో ఇన్నింగ్స్


ఏకైక టెస్టు మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్‌పై భారత్ చారిత్రక విజయం సాధించింది. ఇన్నింగ్స్, 300 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. టెస్టు క్రికెట్ చరిత్రలో టీమిండియాకు పరుగుల పరంగా ఇదే అతిపెద్ద విజయం కావడం విశేషం. భారత బౌలర్ల ధాటికి ఆఫ్ఘనిస్థాన్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ చేతులెత్తేసింది.
చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (126), కేఎల్ రాహుల్ (100) సెంచరీలతో 8 వికెట్లకు 564 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ కేవలం 152 పరుగులకే ఆలౌట్ అయింది. భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ 6 వికెట్లతో సత్తా చాటడంతో ఆఫ్ఘన్ ఫాలో-ఆన్ ఆడాల్సి వచ్చింది.



ఫాలో-ఆన్‌లో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆఫ్ఘనిస్థాన్, కేవలం 35.5 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. భారత స్పిన్నర్లు వాషింగ్టన్ సుందర్ (4 వికెట్లు), కుల్దీప్ యాదవ్ (3 వికెట్లు) ఆఫ్ఘన్ పతనాన్ని శాసించారు. వారికి పేసర్ మహమ్మద్ సిరాజ్ ఒక వికెట్‌తో సహకరించాడు.


రెండో ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘన్ ఓపెనర్లు తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించి కాస్త ప్రతిఘటించినా, సిరాజ్ వికెట్ తీయడంతో వారి పతనం ప్రారంభమైంది. లంచ్ తర్వాత కేవలం 24 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పూర్తిగా ఓటమిని ఖాయం చేసుకుంది. గాయం కారణంగా ఆఫ్ఘన్ ఆటగాడు షరపుద్దీన్ అష్రఫ్ బ్యాటింగ్‌కు రాలేదు.

# విజేతగా జ్వెరెవ్



**పారిస్ :** ఫ్రెంచ్ ఓపెన్ పురుషుల సింగిల్స్ టైటిల్ ను జర్మనీ స్టార్, రెండో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ కైవసం చేసుకున్నాడు. నువ్వానేనా అన్నట్లుగా ఆదివారం జరిగిన ఫైనల్ లో ఇటలీ ఆటగాడు ఫ్లావియో కొబోలిపై 6-1, 4-6, 6-4, 6-7 (7-5), 6-1 స్కోరు తేడాతో జ్వెరెవ్ గెలిచాడు. నాలుగో రౌండ్లో కొబోలీ ట్రైబ్రేకర్లో విజయం సాధించడంతో మ్యాచ్ నిర్ణయాత్మక ఐదో సెట్కు దారితీసింది. అయితే చివరి సెట్ పూర్తి ఆధిపత్యాన్ని సాధించిన జ్వెరెన్ టైటిల్ను తన ఖాతాలో వేసుకున్నాడు. జ్వెరెవ్కు ఇది తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. రెండేళ్ల క్రితం ఇదే టోర్నితో సహా మూడు స్లారు గ్రాండ్ స్లామ్ టోర్నిల్లో ఫైనల్కు చేరుకున్నా టైటిల్ గెలుచుకోవడంలో జెర్వెవ్ విఫలం చెందాడు. ఈ సారి మాత్రం పట్టు విడలేదు. తుదిపోరులోనూ విజయం సాధించాడు. తన కెరీర్లో తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలుచుకోవ డంతో పాటు 30 ఏళ్ల తరువాత ఒక గ్రాండ్ స్లామ్ టైటిల్ గెలుచుకున్న తొలి జర్మన్ ఆటగాడిగా నిలిచాడు. 1996లో బోరిస్ బెకర్ ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలుచుకున్న తరువాత మళ్లీ అలాగే, ఈ ఓపెన్ ఎరాలో ముగ్గురు జర్మనీ ఆటగాళ్లు మాత్రమే గ్రాండ్ స్లామ్ టైటిల్స్ సాధించారు. బెకర్ 1985 నుండి 1996 మధ్య ఆరు గ్రాండ్ స్లామ్ టైటిళ్లను గెలుచుకోగా, మైఖేల్ స్టిచ్ స్టిచ్ 1991లో వింబుల్డన్ టైటిల్ గెలిచారు.

# డబుల్ ఇంజన్ కాదు..
# ట్రబుల్ ఇంజన్ సర్కార్: తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనపై ప్రచారం చేయాలని పిలుపునివ్వడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. సోమవారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనను తీవ్రంగా విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్‌గా కాకుండా ట్రబుల్ ఇంజన్ సర్కార్‌గా మారిందని వ్యాఖ్యానించారు.కేంద్ర ప్రభుత్వం గత 12 ఏళ్ల పాలనలో వ్యవసాయం, ఉపాధి, ధరల నియంత్రణ, ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగ సంస్థల పనితీరులో ఆశించిన ఫలితాలు సాధించలేదని ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలపై భారాలు పెరిగాయని పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో కూటమి రెండేళ్ల పాలనలో అప్పులు పెరిగాయని, సంక్షేమ పథకాల అమలు ఆశించిన స్థాయిలో లేదని, రైతులు, ఉద్యోగులు, మహిళలు, నిరుద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.ప్రత్యేక హోదా, రాయలసీమ అభివృద్ధి ప్యాకేజీ, కడప స్టీల్ ప్లాంట్, పోలవరం వంటి అంశాల్లో పురోగతి కనిపించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారానికి బదులుగా ప్రజా సమస్యల పరిష్కారం, సుపరిపాలనపై దృష్టి పెట్టాలని తులసి రెడ్డి సూచించారు.

# యోగాను నిత్య జీవితంలో
# భాగం చేసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యం

- ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి 'యోగాంధ్ర-2026' వేదిక
- మదనపల్లిలో వేలాదిమందితో ఘనంగా సామూహిక యోగా కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో –సూర్య వాస్తవం:**యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అత్యంత ప్రభావవంతమైన సాధనమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.అంతర్జాతీయ 12వ యోగా దినోత్సవం--2026 సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర-2026"కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం మదనపల్లి ఆర్టీసీ డిపో--1 సమీపంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితర అధికారులు పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు, యోగా శిక్షకుల మార్గదర్శకత్వంలో యోగాసనాలు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, యోగా అభ్యాసకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...యోగాంధ్ర-2026 ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం దిశగా జిల్లా ముందడుగు వేస్తోందన్నారు. యోగా పట్ల ప్రజల్లో పెరుగుతున్న చైతన్యం సంతోషకరమని అన్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరుకావడం యోగాపై వారి ఆసక్తి, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం యోగాను ప్రజల జీవనశైలిలో భాగం చేయాలనే సంకల్పంతో "యోగాంధ్ర" కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, భావోద్వేగ




సమతుల్యత కూడా సాధ్యమవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ యోగా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు వెల్లడించారు. జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్‌కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో జూన్ 11న హార్సీ హిల్స్ మరియు 14న బోయకొండలో కూడా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.యోగాను కేవలం యోగా దినోత్సవానికే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ కార్యకర్తలు యోగా ప్రాధాన్యతను ప్రజలకు వివరించి ఆరోగ్య చైతన్యాన్ని మరింత విస్తరించాలని కోరారు.జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అందుకే యోగాను ఒక రోజు కార్యక్రమంగా కాకుండా ప్రజల దైనందిన జీవనశైలిలో భాగం చేసే దిశగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు చేపట్టిందన్నారు.అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు యోగా సందేశాన్ని ప్రతి ఇంటికీ చేర్చాలని, విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు. నేటి పిల్లలే దేశ భవిష్యత్తని, ఆరోగ్యవంతమైన తరం దేశ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా యోగా శిక్షకుడు పాల్ బ్రహ్మకుమార్ పాల్గొన్న వారితో వివిధ యోగాసనాలు చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలక ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు తదితర సౌకర్యాలను అధికారులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ హైమావతి, డ్వామా పీడీ వెంకటరత్నం, డీపీఓ రాధమ్మ, డీఆర్డీఏ పీడీ నాగేశ్వరరావు, డీఎల్డీఓ లక్ష్మీపతి, డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, తహసీల్దార్ మాధవి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది, విద్యార్థులు, యోగా అభ్యాసకులు, వివిధ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం పోలీస్ పీజీఆర్ ఎస్ లో విప్లవాత్మక మార్పు...

- 'ఏ ఐ- ప్రజావాణి' ద్వారా అర్జీల తయారీ
- 184 వినతులు స్వీకారణ
- ఏ ఐ ప్రజావాణి' సాంకేతికత ద్వారా సిద్ధమైన 15 వినతులు



**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం :**ప్రజా సమస్యల పరిష్కార వేదికైన 'పోలీస్ పీజీఆర్ ఎస్ లో అనంతపురం జిల్లా పోలీస్ శాఖ సాంకేతికత వైపు మరో అడుగు ముందుకు వేసింది. బాధితులకు మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు వీలుగా సరికొత్త 'ఏ ఐ ప్రజావాణి' విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈక్రమంలో స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పీజీఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఇవాళ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారుల నుండి మొత్తం 184 పిటిషన్లను ఎస్పీ స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు తక్షణ పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను ఆదేశించారు.

### ఏ ఐ ప్రజావాణి' ద్వారా 15 పిటిషన్లు సిద్ధం

సోమవారం నాడు పీజీ ఆర్ ఎస్ కార్యక్రమ ప్రత్యేకత ఏంటంటే.. తమ సమస్యలను లిఖితపూర్వకంగా రాయలేని అర్జీదారుల కోసం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఏ ఐ ప్రజావాణి' అద్భుతమైన ఫలితాలను ఇచ్చింది. ఈ సరికొత్త ఏ ఐ వ్యవస్థ ద్వారా కేవలం మాటల రూపంలో సేకరించిన వివరాలతో 15 పిటిషన్లను చట్టబద్ధమైన ఫార్మాట్‌లో సిద్ధం చేశారు. ఇలా డిజిటల్‌గా త్వరితగతిన తయారైన 15 అర్జీలను బాధితులు నేరుగా ఎస్పీ కి సమర్పించగా, ఆయన వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణ పరిష్కారానికి మార్గం సుగమం చేశారు.పీజీఆర్ ఎస్ కు వచ్చిన బాధితులు చదువుకోని వారైనా లేదా తమ సమస్యను లిఖిత పూర్వకంగా రాయలేకపోయినా.. 'ఏ ఐ ప్రజావాణి' వ్యవస్థ వారి మాటలను స్వీకరించి, అత్యంత ఖచ్చితమైన చట్టపరమైన అర్జీగా రూపొందించిందని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా చేరువ చేయడమే మా లక్ష్యం. ఈరోజు పీజీఆర్ ఎస్‌లో 184 పిటిషన్లను స్వీకరించి బాధితులతో నేరుగా మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా మనం ప్రవేశపెట్టిన 'ఏ ఐ ప్రజావాణి' ద్వారా పిటీషన్స్ రైటర్ల ప్రమేయం లేకుండా 15 పిటిషన్లు అత్యంత సులభంగా తయారై మా వద్దకు రావడం సంతోషకరం. ఈ సాంకేతికత భవిష్యత్తులో బాధితులకు మరిన్ని వేగవంతమైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నరు.ఈ పీజీఆర్‌ఎస్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ డీపీవో సిబ్బంది, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# పీఏబీఆర్ కుడికాలువ గట్టుపై కోళ్ల వ్యర్థాల గుట్టలు

- పట్టించుకోని అధికారులు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు!



**కూడేరు – సూర్య వాస్తవం :**మండల కేంద్రమైన కూడేరులో పలు చికెన్ సెంటర్ల నిర్వాహకులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు.

కూడేరు గ్రామ సమీపంలోని తలుపూరుకు వెళ్లే దారిలో, పీఏబీఆర్ కుడికాలువ గట్లపై ఈ కోళ్ల వ్యర్థాలను విచ్చలవిడిగా పారబోస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ, అటుగా వెళ్లే వాహనదారులు, పొలాలకు వెళ్లే రైతులు ముక్కులు మూసుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. పొంచి ఉన్న ప్రమాదాలు ఇబ్బందుల్లో ప్రజలు నిత్యం వందలాది మంది సంచరించే ఈ ప్రధాన రహదారి పక్కనే వ్యర్థాలు వేయడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.కుక్కల సంచారం ప్రమాదాల భయం ఈ వ్యర్థాల కోసం కుక్కలు గుంపులు గుంపులుగా చేరుతుండటంతో, అటుగా వెళ్లే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు అడ్డం వచ్చి ఇప్పటికే పలువురు ప్రమాదాల బారిన పడ్డారు.డంపింగ్ యార్డ్ ఉన్నా నిర్లక్ష్యం మండల కేంద్రంలో వ్యర్థాల నిర్వహణ కోసం ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ అందుబాటులో ఉన్నప్పటికీ, చికెన్ సెంటర్ల నిర్వాహకులు కాలువ గట్టునే డస్ట్ బిన్‌గా వాడుతుండటం గమనార్హం.అధికారుల నిమ్మకు నీరెత్తిన చందం. ఈ ప్రాంతంలో ఇంత జరుగుతున్నా, సంబంధిత అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలు కూడా చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, చికెన్ సెంటర్ల వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడేరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం... ఓటరు జాబితా సవరణపై అధికారుల దృష్టి

- పెళ్లకూరు మండలంలో 26,706 మంది ఓటర్లు
- తప్పులు లేకుండా జాబితా సిద్ధం చేయాలని బీఎల్ఓలకు ఎమ్మార్వో హరికృష్ణ ఆదేశం



**పెళ్లకూరు– సూర్య వాస్తవం:**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో పరిశీలించి పకడ్బందీగా సిద్ధం చేయాలని పెళ్లకూరు మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) సీహెచ్ హరికృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం పెళ్లకూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మండలంలోని బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు), సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు సంబంధించి 36 బీఎల్ఓ కేంద్రాలు పనిచేస్తున్నాయని, ప్రస్తుతం మండలంలో మొత్తం 26,706 మంది ఓటర్లు నమోదై ఉన్నారని తెలిపారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఒకే వ్యక్తి పేరు రెండు చోట్ల నమోదై ఉంటే వెంటనే తొలగించాలని తెలిపారు. అలాగే మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను గుర్తించి జాబితా నుంచి తొలగించాలని ఆదేశించారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం, పొరపాట్లకు తావులేకుండా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని బీఎల్ఓలు, సచివాలయ సిబ్బందికి స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణలో ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి నమోదు ఖచ్చితత్వంతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అధికారులు, బీఎల్ఓలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు రహిత సమాజం లక్ష్యంగా రాయచోటి పోలీసుల ప్రత్యేక తనిఖీలు




**అన్నమయ్య బ్యూరో– సూర్య వాస్తవం:**రాయచోటి పట్టణంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా మరియు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా కటిక నోహిద్ (20), తండ్రి ఫయాజుద్దీన్, నివాసం ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా, రాయచోటి పట్టణం, అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని రాపిడ్ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు.ప్రభుత్వం అందజేసిన డ్రగ్ టెస్ట్ కిట్ ద్వారా పరీక్షించగా గంజాయి వినియోగం చేసినట్లు పాజిటివ్ ఫలితం రావంతో అతనిపై తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ బి.వి. చలపతి గారు మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గంజాయి, మత్తు మాత్రలు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ బి.వి. చలపతి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సైలు విష్ణువర్ధన్ , మహమ్మద్ జహీర్ , పోలీసు సిబ్బంది మరియు ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9948461699 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad )